www.andhrajyothy.com

ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHI

Galaxy S25 Ultra
Galaxy AI

శుక్రవారం | 28-3-2025 | పేజీలు: 6 | వెల (Price) : Rs. 6.50 | సంపుటి (Volume) : 22 సంచిక (Issue) : 86 | శ్రీ క్రోధి నామ సంవత్సరం, ఉత్తరాయణం, శిశిరఋతువు, ఫాల్గుణమాసం, బహుళపక్షం,తిథి: చతుర్దశి రా.7:56 తదుపరి అమావాస్య, నక్షత్రం: పూర్వాభాద్ర రా.10:09 తదుపరి ఉత్తరాభాద్ర, వర్జ్యం: శే. ఉ. 7:45, అమృతఘడియలు: మ.2:57-4:23, దుర్ముహూర్తం: ఉ.8:41-9:30, మ.12:44-1:33, రాహుకాలం: ఉ. 10:30-12:00, సూర్యోదయం: 6:16, సూర్యాస్తమయం: 6:24 | రాజమహేంద్రవరం సిటీ

Rajamahendravaram | Vijayawada | Hyderabad | Mahaboobnagar | Tirupathi | Visakhapatnam | Ananthapuramu | Karimnagar | Tadepalligudem | Warangal | Guntur | Kurnool | Nellore | Srikakulam | Khammam | Kadapa | Ongole | Nallagonda | Nizamabad and Bengaluru

కాకినాడ ఎస్‌డీపీవో కార్యాలయంలో

హెడ్‌కానిస్టేబుల్‌పై చర్యలు

» వీఆర్‌కు పంపిస్తూ కాకినాడ ఎస్పీ ఉత్తర్వులు

» ఇటీవల పిఠాపురం రూరల్ ఎస్‌ఐ ఏసీబీకి చిక్కిన కేసుతో లింకు

» అట్రాసిటీ కేసులో నిందితులను డబ్బులు వసూలు చేస్తున్నట్టు విచారణలో నిర్ధారణ

3

www.andhrajyothy.com

ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHI

జి.అగ్రహారంలో డెంగ్యూ కేసు నమోదు

● అప్రమత్తమైన అధికారులు

● ముమ్మరంగా పారిశుధ్య పనులు

3

శుక్రవారం | 28-3-2025

Rajamahendravaram | Vijayawada | Hyderabad | Mahaboobnagar | Tirupathi | Visakhapatnam | Ananthapuramu | Karimnagar | Tadepalligudem | Warangal | Guntur | Kurnool | Nellore | Srikakulam | Khammam | Kadapa | Ongole | Nallagonda | Nizamabad and Bengaluru | రాజమహేంద్రవరం సిటీ

అక్షర..లక్షలు!

'ఆంధ్రజ్యోతి' పాఠకాభిమానం

ఒక్కటా రెండా ఏకంగా గత 23 ఏళ్లుగా నిరాటంకంగా 'ఆంధ్రజ్యోతి' ప్రయాణం దిగ్విజయంగా కొనసాగుతోంది. ప్రజా సమస్యలపై మా అక్షరం మీ ఆయుధం అంటూ పోరాడడమే కాదు.. పాఠకులకు ఆనందం పంచుతోంది.. వారి ఆదరణ చూరగొంటోంది.. పత్రికకు, పాఠకులకు మధ్య ఉన్న అనుబంధాన్ని పదిలం చేసుకుంటోంది. అక్షరాలా లక్షలాది రూపాయల బహుమతులు.. కాదు కాదు.. ఏకంగా కోటి విలువైన బహుమతులను తమ అభిమాన పాఠకులకు అందిస్తోంది. దీనిలో భాగంగా ఏటా మాదిరిగానే ఈ ఏడాదీ కార్ అండ్ బైక్ రేస్ పేరుతో ఆంధ్రజ్యోతి లక్కీడ్రా కార్యక్రమాన్ని చేపట్టింది. నాలుగు నెలలపాటు కూపన్లు ప్రచురించి, పాఠకుల నుంచి అందుకున్న ఆ కూపన్లను లక్కీడ్రాగా గురువారం రాజమహేంద్ర వరం జిల్లా కార్యాలయంలో నిర్వహించింది.. జిల్లా నుంచి ముగ్గురు విజేతలను ఎంపిక చేసింది. మొదటి మూడు స్థానాలు కోనసీమ పాఠకులనే వరించగా.. ఇక జిల్లాలో 100 మందిని కన్సొలేషన్ బహుమతులకు ఎంపిక చేసింది.. తూర్పుగోదావరి జిల్లా ఎస్పీ నరసింహ కిశోర్, రాజానగరం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ ముఖ్య అతిథులుగా హాజరై విజేతలను ఎంపిక చేశారు. విజేతలైన పాఠకులకు బ్రాంచి మేనేజర్ ఎస్.శ్రీనివాసరావు ఫోన్‌లో సమాచారం అందించారు.



కూపన్ తీస్తున్న ఎస్పీ

2లో



ఆంధ్రజ్యోతి అదృష్టవంతుల ఎంపిక ఇలా.. ఉమ్మడి జిల్లా యూనిట్ కార్యాలయంలో 'ఆంధ్రజ్యోతి' లక్కీడ్రా తీసి తొలి ముగ్గురు విజేతలను ప్రకటిస్తున్న ఎస్పీ నరసింహకిశోర్, ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ, బ్రాంచి మేనేజర్ శ్రీనివాసరావు, ఎడిషన్ ఇన్‌చార్జి బీహెచ్‌వీ మంగేష్, సర్క్యులేషన్ మేనేజర్ గోపాలకృష్ణ, యాడ్స్ మేనేజర్ కృష్ణారావు, స్టాఫ్ రిపోర్టర్లు సత్యనారాయణ, రమేష్

కూపన్ తీస్తున్న ఎమ్మెల్యే

ప్రథమ బహుమతి : బైక్

విజేత : టీఎస్‌వీఎస్.సూర్యనారాయణమూర్తి, మందపల్లి

ద్వితీయ బహుమతి : ఫ్రిడ్జ్

విజేత : అడబాల సత్యనారాయణ, శృంగవరప్పాడు

తృతీయ బహుమతి : టీవీ

విజేత : ములస అప్పలరాజు, రామచంద్రపురం

నాకు లక్ తగిలింది!



మా అమ్మాయికి జన్మించే బిడ్డ అదృష్టం ఇది. ఎందుకంటే మేం మా అమ్మాయికి సీమంతం చేస్తుండగా నాకు ఫోన్ వచ్చింది.. ఆంధ్రజ్యోతి లక్కీడ్రాలో జిల్లా ప్రథమ బహుమతి గెలుచుకున్నారని.. ఆనందం వేసింది.. చాలా ఏళ్లుగా ఆంధ్రజ్యోతి పాఠకుడిని .. ప్రతి ఏడాది డ్రా కోసం ఎదురు చూస్తుంటా.. ఈ ఏడాది ఆ లక్ నాకు తగిలింది.

- సూర్యనారాయణమూర్తి, మందపల్లి, కోనసీమ

తెలుగు భాషను కాపాడుతున్న ఆంధ్రజ్యోతి



తెలుగు భాషను 'ఆంధ్రజ్యోతి' పత్రిక కాపాడుతోంది.. ఎన్నో దేశాలు మాతృభాషను బతికించుకునేందుకు కృషి చేస్తున్నాయి. తెలుగు భాషకు ప్రాధాన్యత ఇస్తున్న ఆంధ్రజ్యోతితో నాకెంతో అనుబంధం ఉంది. ఈ రోజు నన్ను లక్కీడ్రాకు గెస్ట్‌గా పిలవడం ఆనందంగా ఉంది. నేను చదువుకునే రోజుల్లో ఆంధ్రజ్యోతి పత్రిక చదివిన ఘటనలు కళ్లెదుట కదలాడుతున్నాయి.

- నరసింహకిశోర్, ఎస్పీ, తూర్పుగోదావరి జిల్లా

నిజాన్ని నిర్భయంగా రాసేది ఆంధ్రజ్యోతి



నాకు దిక్సూచి ఆంధ్రజ్యోతి.. నా నియోజకవర్గంలో ఆంధ్రజ్యోతి జిల్లా కార్యాలయం ఉండడం ఆనందంగా ఉంది. సమాజ స్థాపనలో ఆంధ్రజ్యోతి చేస్తున్న కృషి అభినందనీయం. ప్రజల్ని చైతన్యవంతుల్ని చేయడంలోనూ, ప్రజల సమస్యల్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడంలో ఆంధ్రజ్యోతి చేస్తున్న కృషి అనిర్వచనీయమైంది.. నిజాన్ని నిర్భయంగా రాయగలిగింది ఆంధ్రజ్యోతి పత్రిక మాత్రమే.

- బత్తుల బలరామకృష్ణ, ఎమ్మెల్యే, రాజానగరం





చైర్‌పర్సన్ తీరును తప్పుబడుతున్న వైసీపీ కౌన్సిలర్ నాగేంద్ర, సమావేశంలో ఎమ్మెల్యే ఆనందరావు.. సమావేశంలో ఆగ్రహం వ్యక్తం చేస్తున్న చైర్‌పర్సన్ రెడ్డి సత్యనాగేంద్రమణి

భయపెడుతున్నారు.. బెదిరిస్తున్నారు!

» పార్టీ అధిష్ఠానం దృష్టికి తీసుకెళ్లి అవిశ్వాసం పెడతాం

» అమలాపురం మున్సిపల్ చైర్‌పర్సన్ భర్త తీరుపై వైసీపీ కౌన్సిలర్ల ఆగ్రహం

» నల్లబ్యాడ్జీలు ధరించి విధులకు హాజరైన అధికారులు

అమలాపురం టౌన్, మార్చి 27(ఆంధ్రజ్యోతి): పురపాలక సంఘంలో అన్నిశాఖల అధికారులు, సిబ్బంది సహా బిల్‌కలెక్టర్లను సైతం మున్సిపల్ చైర్‌పర్సన్ భర్త బతకనివ్వడంలేదని అధికారపక్ష వైసీపీ కౌన్సిలర్ మట్టపర్తి నాగేంద్ర ఆగ్రహం వ్యక్తంచేశారు. పురపాలక సంఘంలో పనిచేస్తున్న ఉద్యోగులు, సిబ్బంది నల్లబ్యాడ్జీలు ధరించి విధులకు హాజరుకావడానికి అదే కారణమన్నారు. ఉద్యోగులు, సిబ్బందిని ఆమె భర్త బెదిరిస్తున్నారు, భయపెడుతున్నారన్నారు. జరుగుతున్న పరిణామాలను పార్టీ అధిష్ఠానం దృష్టికి తీసుకువెళ్లి చైర్మన్‌పర్సన్‌పై అవిశ్వాసం తీసుకువస్తామని ఆయన అన్నారు. అమలాపురం మున్సిపల్ కౌన్సిల్ సాధారణ సమావేశం చైర్‌పర్సన్ రెడ్డి సత్యనాగేంద్రమణి అధ్యక్షతన వాదోపవాదాల నడుమ గురువారం అరుపులు, కేకలతో దద్దరిల్లింది. మున్సిపల్ ఉద్యోగులు నల్ల బ్యాడ్జీలు ధరించి విధులకు హాజరు కావడానికి దారితీసిన పరిస్థితులపై అధికార వైసీపీ కౌన్సిలర్లే ప్రశ్నించారు. ఈ వ్యవహారంపై తొలుత చైర్‌పర్సన్ రెడ్డి సత్యనాగేంద్రమణి పత్రికల్లో వచ్చిన కథనాలను ఉటంకిస్తూ రాసుకొచ్చిన స్క్రిప్టును యథాతథంగా చదివేశారు. నేను, నా భర్త ఎవరినీ ఇబ్బంది పెట్టలేదని, తిట్టలేదని వివరణ ఇచ్చారు. పలువురికి శాపనార్థాలు పెడుతూ అంతా దేవుడే చూసుకుంటాడు అని చైర్‌పర్సన్ అనడంతో మరోసారి కౌన్సిలర్ నాగేంద్ర విరుచుకుపడ్డారు. పురపాలక సంఘంలో ఏ ఒక్కరికీ ఇబ్బంది కలిగించకుండా పనిచేసే రాజీవ్ అనే ఉద్యోగిని ఇక్కడి నుంచి పంపించేయాలని కోరుతూ మున్సిపల్ కమిషనర్‌కు లేఖ రాసిన మాట వాస్తవం కాదా అని ప్రశ్నించారు. నల్ల బ్యాడ్జీలు ధరించి విధులకు హాజరు కావడానికి గల కారణాలను మున్సిపల్ ఆర్వో శ్రీలక్ష్మి వివరించారు. నాలుగు నెలల కిందటే వచ్చిన ఉద్యోగి రాజీవ్ పట్ల వ్యవహరించిన తీరుతోనే ఇలా చేశామని, లిఖిత పూర్వకంగా నిరసన తెలుపుతామని కమిషనర్‌కు లేఖ ఇవ్వలేదని, నోటిమాటగా మాత్రమే చెప్పామని వివరణ ఇచ్చారు. ఆరు నెలలోపు ఉద్యోగిని బదిలీ చేయరాదనే నిబంధన ఏమైనా ఉందా అని ఎమ్మెల్యే ఆనందరావు మున్సిపల్ ఉద్యోగులను ప్రశ్నించారు. ఒక దశలో బ్లాక్‌మెయిల్‌కు దిగుతున్నారా అని హెచ్చరించారు. అసెంబ్లీ మాదిరిగానే కౌన్సిల్ కూడా చట్టసభ అన్న విషయాన్ని మర్చిపోతే ఎలా అని మండిపడ్డారు. ఈ విషయంపై కలెక్టర్ లేదా ఆర్డీవోతో విచారణ జరిపించమంటారా అని ప్రశ్నించారు. ఈ అంశంపై చైర్‌పర్సన్, అధికార పక్ష కౌన్సిలర్ల మధ్య ఒక దశలో వాగ్వివాదం చోటు చేసుకుంది. పత్రికల్లో వచ్చిన కథనాలను తీసుకువచ్చి సభా సమయాన్ని వృథా చేయడం తగదని వైసీపీ కౌన్సిలర్ సంసాని బులినాని చైర్‌పర్సన్‌కు హితవు పలికారు. క్లాప్ ప్రోగ్రాంలో భాగంగా పెండింగ్ బకాయిలకు మున్సిపల్ సాధారణ నిధుల నుంచి రూ. 20.49 లక్షలు చెల్లించే అంశంపై పనిచేస్తున్న ఆటో టిప్పర్ల డ్రైవర్లకు జీతాలు చెల్లిస్తున్నారా అని వైసీపీ కౌన్సిలర్లు ప్రశ్నించారు. గత ప్రభుత్వంలో యూజర్ చార్జీలు వసూలు చేయడం వల్ల జీతాలు చెల్లించేవారమని, కూటమి ప్రభుత్వం యూజర్ చార్జీలను రద్దు చేయడం వల్ల ఈ పరిస్థితి ఏర్పడిందని కమిషనర్ కేవీఆర్ఆర్ రాజు వివరణ ఇచ్చారు. అనేక అంశాలపై కౌన్సిలర్లు యేడిద శ్రీను, పిండి అమరావతి, నాగారపు వెంకటేశ్వరరావు, బండారు గోవిందు తదితరులు మాట్లాడగా అధికారులు, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

కార్పొరేషన్‌గా మారితేనే సంపూర్ణ అభివృద్ధి : ఎమ్మెల్యే ఆనందరావు

ఉమ్మడి తూర్పుగోదావరిలో రాజమహేంద్రవరం, కాకినాడ అభివృద్ధి చెందినంతగా అమలాపురం అభివృద్ధి చెందకపోవడానికి గల కారణాలను కౌన్సిలర్లు గుర్తించాలని ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు అన్నారు. అమలాపురం పట్టణ, పరిసర గ్రామాలను విలీనంచేసి కార్పొరేషన్‌గా అభివృద్ధి చేసిననాడే పట్టణాభివృద్ధి సంపూర్ణ స్థాయిలో జరుగుతుందన్నారు. అమలాపురం పట్టణాభివృద్ధికి అందరూ సమన్వయంతో పంపించిన మాస్టర్ ప్లాన్ ఆమోదం పొందిందని, అయితే కౌన్సిల్ చెప్పినట్టు జరగలేదన్నారు. మాస్టర్ ప్లాన్‌కు సవరణ చేయాల్సి ఉందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ట్రాఫిక్ సమస్యను పరిష్కరించేందుకు, భవిష్యత్తు అవసరాల కోసం ఏడు బ్రిడ్జీలు నిర్మించాల్సి ఉండగా ప్రస్తుత వేసవి సీజన్‌లో రెండు బ్రిడ్జీలు నిర్మాణానికి శంకుస్థాపన చేయనున్నట్టు ఆనందరావు సభ్యుల హర్షధ్వానాల మధ్య ప్రకటించారు. తాగునీటి సమస్యను పూర్తిస్థాయిలో పరిష్కరించేందుకు రూ.100 కోట్ల వరకు ఖర్చు అవుతుందని, కానీ అధికారులు సమగ్ర సమాచారం ఇవ్వని పరిస్థితిని వివరించారు. రైల్వేలైన్ మార్పు అంశంపై ఎమ్మెల్సీ కుడుపూడి సూర్యనారాయణరావు మాట్లాడారు. రైల్వేలైన్ విషయంలో స్థానిక సంస్థల నిర్ణయాన్నీ పరిగణనలోకి తీసుకుంటామని ఎమ్మెల్యే చెప్పారు.

గడువు లేదిక..



మార్చి నెలాఖరు వరకు మాత్రమే గడువు ఉంది. అంటే మరో మూడు రోజులే. రేషన్ కార్డులకు ఈకేవైసీ తప్పనిసరి అని ప్రభుత్వం చెబుతూ వస్తోంది. ఏ పథకానికి అయినా అర్హతగా రేషన్‌కార్డునే తీసుకుంటారు. దాంతో రేషన్‌కార్డు విషయంలో అప్రమత్తత ఉండాలి. ఇప్పుడు రేషన్‌కార్డులకు ఈకేవైసీ చేయించుకోవడానికి గడువు దగ్గరకు వచ్చేసింది. ఈకేవైసీ లేకపోతే పథకాలు పొందే అర్హతనూ కోల్పోతారు. అలాగే ఉచిత గ్యాస్ సిలిండర్లు పొందాలంటే ఈనెలాఖరులోగా మొదటి విడత సిలిండర్ బుక్ చేసుకోవాలి. లేదంటే ఒక సిలిండర్ పొందే అవకాశం కోల్పోతారు.



రేషన్‌కార్డులకు ఈకేవైసీ

» జిల్లాలో 1.43 లక్షల లబ్ధిదారులు ఈకేవైసీ పెండింగ్

» ఈకేవైసీ లేకుంటే పథకాలు కట్ అయ్యే అవకాశం

» ఈనెల 31వ తేదీ వరకే గడువు

» గడువు పెంచాలని కోరుతున్న లబ్ధిదారులు

అంబాజీపేట, మార్చి 27(ఆంధ్రజ్యోతి): కొత్త రేషన్‌కార్డులు జారీచేయాలనే ఉద్దేశంతో కూటమి ప్రభుత్వం ఉండగా.. అదే తరుణంలో బోగస్ కార్డుల ఏరివేతకూ కసరత్తు చేస్తోంది. పథకాలకు రేషన్‌కార్డులు ప్రామాణికం కావడంతో కొనసాగింపు, కొత్తవి జారీ చేయడంపైనా ప్రభుత్వం ఆచితూచి వ్యవహరిస్తోంది. ఇదే సమయంలో రేషన్‌కార్డుదారులు ఈనెల 31వ తేదీలోపు ఈకెవైసీ ప్రక్రియ పూర్తిచేయాలని జిల్లా యంత్రాంగం ఇప్పటికే తహశీల్దార్లను ఆదేశించింది. తహశీల్దార్లు గ్రామ రెవెన్యూ, రేషన్ డీలర్లతో ప్రత్యేక సమావేశాలు ఏర్పాటుచేసి ఈకేవైసీలను త్వరితగతిన పూర్తిచేయాలని ఆదేశాలు జారీ చేశారు. జిల్లా 15,25,708 మంది లబ్ధిదారులు ఉండగా గురువారం నాటికి 13,82,339 మంది ఈకేవైసీ పూర్తికాగా 1,43,369 మంది ఈకేవైసీని పూర్తిచేసుకోవాల్సి ఉంది. ఇందులో రామచంద్రపురం డివిజన్‌కు సంబంధించి 3,85,445 మంది లబ్ధిదారులు ఉండగా 3,53,553 పూర్తికాగా 31892 మంది ఈకేవైసీ చేయించుకోవాల్సి ఉంది. అమలాపురం డివిజన్‌కు సంబంధించి 6,81,287 లబ్ధిదారులు ఉండగా 6,15,411 మందికి పూర్తికాగా 68,876 మందికి ఈకేవైసీ పూర్తిచేయాల్సి ఉంది. అలాగే కొత్తపేట సబ్ డివిజన్‌కు సంబంధించి 4,58,876 మందికి 4,16,375 మంది పూర్తి కాగా 42,601 మందికి ఈకేవైసీ పూర్తిచేయాల్సి ఉంది. దీంతో ప్రభుత్వం వారి నుంచి వేలిముద్రలను, కంటి ఐరీస్ ద్వారా ఈకేవైసీని పూర్తిచేయాలని ఆదేశించింది. కార్డులోని ప్రతి సభ్యుడు సమీపంలోని రేషన్ డీలర్, వీఆర్వో, సచివాలయ సిబ్బంది లాగిన్లలో ఆధార్‌కార్డు చూపించి వేలిముద్రలు లేదా ఐరిస్ ఇవ్వాల్సి ఉంది. లేదంటే మార్చి 31 తరువాత వారి పేర్లను కార్డు నుంచి తొలగిస్తారని అధికారులు ఇప్పటికే సూచిస్తున్నారు. గ్రామ, వార్డు సచివాలయల్లో మొబైల్ యాప్, రేషన్‌ల్లోని ఈపోస్ పరికరాల ద్వారా అప్‌డేట్ చేసుకోనేలా అధికారులు సౌకర్యం కల్పించారు. ఐదేళ్లలోపు పిల్లలకు ఈకేవైసీ నుంచి మినహాయింపునిచ్చారు. ఇప్పటికే ఈకేవైసీ ప్రక్రియ జిల్లాల్లోని ప్రతి గ్రామంలో జోరుగా జరుగుతుంది. రేషన్‌కార్డులోని లబ్ధిదారులందరికి వెలిముద్రలు నమోదు చేయడంతో దాదాపు కార్డులు ప్రక్షాళన జరిగి వాస్తవ లబ్ధిదారులకు మాత్రమే రేషన్ పంపిణీ చేసేందుకు అవకాశం కలుగుతుందని పలువురు అభిప్రాయపడుతున్నారు.

పథకాల కోసం పాట్లు....

ప్రభుత్వం అమలు చేయనున్న సూపర్ సిక్స్ పథకాలు రేషన్‌కార్డు ప్రతిపాదిక కావడంతో పథకాల లబ్ధిదారులు ఈ కార్డులను నిలబెట్టుకోవడం కోసం పాట్లు పడుతున్నారు. కొంతమంది లబ్ధిదారులు కొత్త రేషన్‌కార్డుల కోసం ఎదురుచూస్తున్నారు. అదే సమయంలో కార్డులో మార్పులు, చేర్పుల కోసం పెద్ద సంఖ్యలో లబ్ధిదారులు నిరీక్షిస్తున్నారు. మే నెల నుంచి ప్రభుత్వం సూపర్‌సిక్స్ పథకాలను పూర్తిస్థాయిలో అమలు చేసే దిశగా కూటమి ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. ముందుగా లబ్ధిదారుల ఖరారులో భాగంగా రేషన్‌కార్డులు ప్రామాణికంగా భావిస్తున్నారు. దీంతో ఇప్పుడు రేషన్‌కార్డుల కొనసాగింపు, పథకాల లబ్ధిదారుల ఎంపికలో ఈ కార్డులు, ఈకేవైసీ ప్రక్రియ కీలకంగా మారుతోంది. ఇదిలా ఉండగా కొంత మందికి ఆధార్ అప్‌డేట్ లేకపోవడంతో వేలిముద్రలు పడని లబ్ధిదారులు ఆధార్ సెంటర్ల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు. ప్రభుత్వం ఆయా గ్రామాల్లోని సచివాలయాల్లో ప్రత్యేక ఆధార్ క్యాంపులు నిర్వహించి ఆధార్ ఆప్‌డేట్‌కు అవకాశం కల్పించింది. ఒకపక్క ఈకేవైసీ గడువు సమయం దగ్గరపడడంతో లబ్ధిదారులలో ఆందోళన నెలకొంది. ఈకేవైసీ చేయించుకునేందుకు సచివాలయం, రేషన్ డీలర్ల వద్దకు వెళ్లిన లబ్ధిదారులు సర్వర్ పనిచేయకపోవడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ క్రమంలో నిర్దేశించిన సమయం సరిపోదని, ఈకేవైసీకి గడువు పెంచాలని పలువురు కోరుతున్నారు.

ఉచిత గ్యాస్‌కు ఆఖరి చాన్స్

» జిల్లాలో విజయవంతంగా ఉచిత గ్యాస్ సిలిండర్ల పథకం అమలు

» తొలి విడత 3.96 లక్షల మంది మహిళలకు రూ.31.38 కోట్ల రాయితీ లబ్ధి

» ఈ నెలాఖరుతో ముగియనున్న సిలిండర్ల సబ్సిడీ గడువు

(అమలాపురం-ఆంధ్రజ్యోతి)

సార్వత్రిక ఎన్నికల వేళ టీడీపీ కూటమి ఇచ్చిన మేనిఫెస్టో అమలులో భాగంగా ఉచిత గ్యాస్ సిలిండర్‌ల పథకం అమలు వేగవంతమైంది. లబ్ధిదారులందరికీ ప్రభుత్వం మొదటి విడతగా చెల్లించాల్సిన గ్యాస్ సిలిండర్ల సొమ్ములు ఇప్పటికే వారి ఖాతాలకు జమయ్యాయి. దాంతో ముఖ్యంగా మహిళలు చంద్రబాబు ప్రవేశపెట్టిన ఉచిత గ్యాస్ సిలిండర్ల పథకం అమలుతీరు పట్ల హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్రంలో చంద్రబాబు కూటమి అధికారంలోకి వచ్చిన పది నెలల కాలంలోనే డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లాలోని ఉచిత గ్యాస్ సిలిండర్ల పథకం ద్వారా సుమారు రూ.31.38 కోట్లను సబ్సిడీ రూపంలో ప్రభుత్వం వారి ఖాతాలకు జమచేసింది. జిల్లాలో వివిధ కంపెనీలకు చెందిన మొత్తం 5.50 లక్షల గ్యాస్ కనెక్షన్లు మనుగడలో ఉన్నాయి. వాటిలో 3,96,367 గ్యాస్‌కనెక్షన్లు దీపం-2 పథకం కింద అర్హత కలిగి ఉన్నాయి. అయితే వాటిలో 3,92,755 కనెక్షన్లకు సంబంధించిన లబ్ధిదారులు ఉచిత గ్యాస్ సిలిండర్ పథకాన్ని ఇప్పటివరకు సద్వినియోగం చేసుకున్నారు. వాస్తవానికి జిల్లాలో మొత్తం రూ.31.47 కోట్లను సబ్సిడీ రూపంలో ప్రభుత్వం విడుదల చేసింది. ఇక మొదటి విడత గడువు మార్చి నెలాఖరు నాటికి ముగియనున్న నేపథ్యంలో మిగిలిన 5వేల పైచిలుకు లబ్ధిదారులు ఈ పథకాన్ని వినియోగించుకోవాల్సి ఉంది. కాగా జిల్లాలో వివిధ ఆయిల్ కంపెనీల ద్వారా మంజూరైన కనెక్షన్లు పొందిన లబ్ధిదారుల వివరాలు ఇలా ఉన్నాయి. భారత్ పెట్రోలియం కార్పొరేషన్ ద్వారా 44,866 మంది లబ్ధిదారులకుగాను ఇప్పటివరకు 44,536 మంది దీపం పథకం కింద బుక్ చేసుకోగా వీరికోసం ప్రభుత్వం రూ.3,54,61,516 సబ్సిడీని విడుదల చేసింది. వారిలో 44,399 మందికి ఇప్పటివరకు రూ.3,53,53,050 సబ్సిడీని చెల్లించారు. ఇక హిందుస్థాన్ పెట్రోలియం కార్పొరేషన్ ద్వారా 2,69,361 కనెక్షన్‌లకు 2,65,855 మంది బుక్ చేసుకోగా వీరికి 21,55,06,992 రాయితీని ప్రభుత్వం విడుదల చేసింది. వారిలో 2,65,038 మందికి రూ.21,48,39,175 సబ్సిడీని చెల్లించారు. ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ ద్వారా 82,140 కనెక్షన్లకుగాను 81,532 మంది బుక్ చేసుకోగా వారికి రూ.6,37,38,661 సబ్సిడీని ప్రభుత్వం విడుదల చేసింది. వారిలో 81,399 కనెక్షన్లకు రూ.6,36,37,461 రాయితీని చెల్లించారు. ఇదిలా ఉండగా దీపం పథకం కింద వివిధ కారణాల వల్ల 832 కనెక్షన్ల సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టగా 458 కనెక్షన్ల సమస్యలను పరిష్కరించారు. ఇక 374 కనెక్షన్లకు సంబంధించి సంబంధిత శాఖ అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. కాగా తొలి విడత గ్యాస్ సిలిండర్ పొందడానికి ఈనెలాఖరు వరకు మాత్రమే గడువు ఉంది. ఈలోపే అర్హత కలిగిన మిగిలిన లబ్ధిదారులు గ్యాస్ సిలిండర్‌ను బుక్ చేస్తే సబ్సిడీ లభిస్తుంది.

ఉగాది నుంచి పీ-4 విధానానికి శ్రీకారం : కలెక్టర్




రాష్ట్ర ప్రధానకార్యదర్శి విజయానంద్ వీడియో కాన్ఫరెన్సులో పాల్గొన్న కలెక్టర్

అమలాపురం, మార్చి 27 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన పీ-4 విధానానికి ఉగాది నుంచి శ్రీకారం చుట్టనున్నట్టు కలెక్టర్ ఆర్.మహేష్‌కుమార్ తెలిపారు. ప్రభుత్వం, దాతలు, ప్రజల భాగస్వామ్య పథకమైన పీ-4 కార్యక్రమానికి కోనసీమ జిల్లా నుంచి 280 మంది లబ్ధిదారులను ఉగాదిరోజున అమలాపురం రప్పిస్తున్నట్టు కలెక్టర్ తెలిపారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ గురువారం అమరావతి నుంచి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్సులో పాల్గొన్న అనంతరం కలెక్టర్ అధికారులను ఉద్దేశించి కలెక్టరేట్‌లో మాట్లాడారు. స్వర్ణాంధ్ర-2047 విజన్ డాక్యుమెంట్‌లో భాగంగా పీ-4విధానం చేపట్టారన్నారు. జిల్లాలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల నుంచి ఏడు బస్సులను ఏర్పాటుచేసి ఒక్కో బస్సులో 40 మంది లబ్ధిదారులు చొప్పున అమరావతి పంపిస్తున్నామన్నారు. జిల్లాకు నోడల్ అధికారిగా కొత్తపేట ఆర్డీవో శ్రీకర్‌ను నియమించారు. సీపీవో మొబలైజేషన్ ఏర్పాట్లు పర్యవేక్షిస్తారని డీఎల్డీవో కొత్తపేట, డ్వామా పీడీ, డీఆర్డీఏ పీడీ, జిల్లా వ్యవసాయాధికారి లబ్ధిదారులను ఎంపిక చేయాలన్నారు. దేవాదాయ ధర్మాదాయశాఖ సహకారంతో ఆయా లబ్ధిదారులకు ఉగాది పర్వదినాన ఉగాది పచ్చడి, పులిహోర అల్పాహార వసతులు సంప్రదాయబద్ధంగా ఏర్పాటుచేయాలన్నారు. వారికి భోజన వసతి కల్పించామన్నారు. మొబైల్ యాప్ ద్వారా ప్రతీ కుటుంబం నుంచి 27 ప్రశ్నలకు సంబంధించిన వివరాలు సేకరించి లబ్ధిదారులను ఎంపిక చేశామన్నారు. విద్యుత్ కనెక్షన్లు లేనివారు, బ్యాంకు వ్యక్తిగత ఖాతా, ఆదాయ వనరులు, గ్యాస్‌కనెక్షన్లు, పక్కా ఇళ్లు లేనివారిని అర్హులుగా గుర్తించామన్నారు. ఆయా కుటుంబాలకు మద్దతుగా నిలిచేలా పీ-4 ఉంటుందన్నారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ టి.నిషాంతి, డీఆర్వో బీఎల్ఎన్ రాజకుమారి, ఆర్డీవోలు శ్రీకర్, అఖిల, సీపీవో వెంకటేశ్వర్లు, డ్వామా పీడీ ఎస్.మధుసూదన్, పరిశ్రమల కేంద్ర జనరల్ మేనేజర్ పీకేపీ ప్రసాద్ పాల్గొన్నారు.

ఆధార్ సమస్య ఏదైనా.. ఇక్కడే పరిష్కారం





కాకినాడలోని ఆధార్ సెంటర్

- అప్పట్లో హైదరాబాద్.. ఇప్పుడు రాష్ట్రంలో మూడుచోట్ల సెంటర్లు
- విజయవాడ, విశాఖపట్నంతోపాటు కాకినాడలో ఏర్పాటు
- స్థానిక సెంటర్లలో మార్పులు జరగని వాటికి ఇక్కడ పరిష్కారం
- రోజుకు 500మందికి అప్లోడ్ చేయగల సామర్థ్యం
- ఆదివారం కూడా పనిదినమే

ఆంధ్రజ్యోతి/కార్పొరేషన్(కాకినాడ)

ప్రభుత్వ పథకం కావాలన్నా.. బ్యాంక్ అకౌంట్ కావాలన్నా.. లోన్ కావాలన్నా.. ఆధార్.. ఆధార్.. ఆధార్.. ఇలా ఏ పని జరగాలన్నా.. ఆధార్ కార్డే ఆధారం. ఇది ఎన్నో విధాలుగా ఉపయోగపడుతుంది. ఇలాంటి ఆధార్ కార్డులో ఎలాంటి తప్పు లేకుండా చూసుకోవాలి. ఆధార్‌లో స్వల్ప మార్పులకు స్థానిక ఆధార్‌సెంటర్లలో చేసుకునే అవకాశం ఉంది. కానీ, పెద్దస్థాయిలో తప్పులు ఉంటే మార్పు చేసుకోవడానికి ఒకప్పుడు హైదరాబాద్ వెళ్లాల్సి వచ్చేది. కానీ, ఇప్పుడు కాకినాడలో అందుబాటులోకి వచ్చింది. మన రాష్ట్రంలో ఉన్న మూడు ఆధార్ సెంటర్లలో ఇక్కడే ఒకటి ఉండడం విశేషం.

యుఐడీఏఐ ద్వారా అప్‌డేట్

ఒక ప్రదేశం నుంచి మరొక ప్రదేశానికి మారాలన్నా, చిరునామా మార్చుకోవాలన్నా ఆధార్ అప్‌డేట్ తప్పనిసరి. ఆధార్‌కార్డులో మీ సమాచారం ఎప్పటికప్పు డు అప్‌డేట్ చేసుకోవాలని కేంద్ర విశిష్ట గుర్తింపు ప్రాధికార సంస్థ(యుఐడీఏఐ) ప్రోత్సాహం కల్పిస్తూనే ఉంది. ఆధార్‌కార్డులు సాధారణంగా చాలామంది అప్‌డేట్ చేసుకోవాల్సి వస్తుంది. పేరు తప్పు ఉండడమో, చిరునామా తప్పుగా ఉండడం లేదా అప్‌డేట్ చేసుకోవాల్సి రావడం.. పుట్టిన తేదీ మార్పు చేయాల్సి ఉండడం, ఫొటో, ఫోన్ నెంబరు అప్‌డేట్ చేయించుకుంటారు. ఆధార్‌కార్డు తప్పనిసరి అయిపోయింది. గుర్తింపు కార్డు దగ్గర నుంచి బ్యాంక్ అకౌంట్ కావాలన్నా,పాన్‌కార్డు కోసమైనా ఇంకా ప్రభుత్వ పథకాల ప్రయోజనాల కోసమైనా ఆధార్‌కార్డు ఉండాలి. అందులో సరైన వివరాలు ఉండాలి. మరీ ముఖ్యంగా ఆధార్‌కార్డు తీసుకుని పదేళ్ల గడిస్తే తప్పకుండా అప్‌డేట్ చేసుకోవడానికి బయోమెట్రిక్ వంటి వివరాలు అప్‌డేట్ చేసుకోవడం మంచిది. ఆధార్ డాక్యుమెంట్లు అన్నీ అప్‌టు డేట్ ఉండాలి. ఆధార్ సెంటర్‌లో అప్‌డేట్ చేసుకోవాల్సి వస్తే మాత్రం ఇక్కడ అప్లికేషన్ చార్జి పేరిట రూ.50పైకిగా వసూలు చేస్తారు.

ఆదివారం కూడా పనివేళలే..

ప్రతిరోజూ ఉదయం 9.30గంటల నుంచి సాయంత్రం 6గంటల వరకు పనిచేయడంతోపాటు ఆదివారం కూడా పని వేళలే. ఇక్కడ మేనేజర్‌తోపాటు 20మంది సిబ్బంది పనిచేస్తారు.

ఆధార్ సేవల చార్జీలు.. ఇలా..

ఆధార్ నమోదు, తప్పనిసరి బయోమెట్రిక్ అప్‌డేట్, డెమోగ్రాఫిక్ అప్‌డేట్ వయస్సు ఐదు నుంచి ఏడు, 15 నుంచి 17 వయస్సు వారికి పూర్తిగా ఉచితం. ఆధార్ డౌన్‌లోడ్ అండ్ ప్రింట్ రూ.30 మాత్రమే. డెమోగ్రాఫిక్ అప్‌డేట్, డాక్యుమెంట్ అప్లోడ్‌కి రూ.50 మాత్రమే. బయోమెట్రిక్ అప్‌డేట్, డెమోగ్రాఫిక్ అప్‌డేట్‌తో లేక కేవలం బయోమెట్రిక్ అప్‌డేట్‌కి రూ.100 మాత్రమే. ఇంటివద్ద ఆధార్ ఎనరోల్‌మెంట్, అప్‌డేట్ కోసం రూ.700 అదనంగా ప్రతీ వ్యక్తికి రూ.350 చార్జి చేస్తారు.

ఇప్పుడు కాకినాడలోనే..

జిల్లాలో ఆధార్ అప్‌డేట్స్ కోసం ఏర్పాటు చేసిన సెంటర్లలో పరిష్కారం కాని సమస్యలు తలెత్తితే హైదరాబాద్ వెళ్లక తప్పేది కాదు. అక్కడ మాత్రమే సమస్య పరిష్కరించేవారు. కానీ ఇప్పుడు మన కాకినాడలోను ఆ సెంటర్ ను పెట్టారు. యూఐడీఏఐ ఆధ్వర్యంలో దేశం మొత్తం మీద 80 ఆధార్ సెంటర్లు ఉంటే మన రాష్ట్రంలో విజయవాడ, విశాఖపట్నం తర్వాత మ న కాకినాడలోనే బాలత్రిపురసుందరి దేవాలయం ఎదురుగా ఏర్పాటు చేశారు. దీంతో ఆధార్ అప్‌డేట్స్‌లో ఎలాంటి సమస్య వచ్చినా హైదరాబాద్ వెళ్లాల్సిన పని లేకుండా ఇక్క డే పరిష్కరిస్తున్నారు. రోజుకు 500 ఆధార్ అప్‌డేట్స్ చేయగల కెపాసిటీ ఈ సెంటర్‌కి ఉంది. రోజుకి 400 నుంచి 500మంది ఆధార్ అప్‌డేట్స్ కోసం వస్తుంటారు. ఈ ఆధార్ సెంటర్‌లో అధికసంఖ్యలో కౌంటర్లు ఉండడంతోపాటు శిక్షణ పొందిన సిబ్బంది ఉండడంతో సమస్యలు త్వరితగతిన పరిష్కరిస్తారు. 18ఏళ్లు దాటిన వారికి కొత్త ఆధార్ కావాలన్నా, ఎన్ఆర్ఐలకు కొత్త ఆధార్ కార్డు కావాలన్నా, ఫారిన్ సిటిజన్లకు ఆధార్ కోసం ఇక్కడ మాత్రమే ఆధార్ అవుతుంది. వృద్ధులు, దివ్యాంగులకు వీల్‌చైర్ సౌకర్యంతోపాటు లిఫ్ట్ సౌకర్యం కూడా ఉంది. ఈ సెంటర్‌కి తగిన ప్రాచుర్యం లేకపోవడంతో ఇంకా ఆధార్ సమస్యల కోసం జిల్లావాసులు రకరకాల ఆధార్ సెంటర్లు చుట్టూ తిరుగుతూనే ఉన్నారు.

ఇక్కడే పరిష్కరిస్తున్నాం..

ఈ ఆధార్ సెంటర్ కోసం చాలా మందికి తెలియక ఆధార్ అప్‌డేట్స్‌లోని సమస్యల కోసం ఎక్కడెక్కడికో తిరుగుతున్నారు. హైదరాబాద్ కూడా వెళ్లాల్సిన పని లేకుండా అన్ని సమస్యలు ఇక్కడే పరిష్కరిస్తాం. ప్రతిఒక్కరూ మీ ఆధార్ సెంటర్‌ని సద్వినియోగం చేసుకోవాలి.

-కె.శ్రీనివాస్ వర్మ, ఆధార్ సెంటర్ మేనేజర్, కాకినాడ


ఆంధ్రజ్యోతి కార్ అండ్ బైక్ రేస్ డ్రాలో లక్కీ కూపన్లను కలుపుతున్న దృశ్యం

అక్షర..లక్షలు!

ఆంధ్రజ్యోతి పాఠకాభిమానం.. యూనిట్ ఆఫీస్‌లో ఉమ్మడి జిల్లా లక్కీడ్రా

మూడు ప్రధాన బహుమతులతోపాటు 103 మందికి గిఫ్టుల నజరానా






ఆంధ్రజ్యోతి పాఠకుల కోసం నిర్వహించిన లక్కీడ్రాలో విజేతలను ప్రకటిస్తున్న ఆంధ్రజ్యోతి బీఎం, ఎడిటోరియల్, యాడ్స్, సర్క్యులేషన్ ఉద్యోగులు, ఏజెంట్లు

తెలుగు భాష పరిరక్షణలో ఆంధ్రజ్యోతి కృషి అభినందనీయం

తూర్పు గోదావరి జిల్లా ఎస్పీ నరసింహ కిశోర్

దివాన్‌చెరువు, మార్చి 27 (ఆంధ్రజ్యోతి): తెలుగు భాష అభివృద్ధికి ఆంధ్రజ్యోతి చేస్తున్న కృషి అభినందనీయమని జిల్లా ఎస్పీ నరసింహకిశోర్ అన్నారు. తూర్పుగోదావరి జిల్లా దివాన్‌చెరువులోని యూనిట్ కార్యాలయంలో గురువారం నిర్వహించిన ఆంధ్రజ్యోతి లక్కీడ్రాకు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. 'నా ఐపీఎస్ ప్రిపరేషన్‌లో కూడా ఆంధ్రజ్యోతి పత్రిక చదవడం ఎంతో ఉపకరించిందన్నారు. పాఠకులకు లక్కీడ్రా నిర్వహించడం అభినందనీయమన్నారు. రాజానగరం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ మాట్లాడుతూ ప్రజల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తూ వారధిగా నిలుస్తున్న ఆంధ్రజ్యోతి యాజమాన్యానికి అభినందనలు తెలియజేశారు. బ్రాంచ్ మేనేజర్ ఎస్.శ్రీనివాసరావు మాట్లాడుతూ కొన్నేళ్లుగా ఆంధ్రజ్యోతి లక్కీడ్రా నిరంతరాయంగా కొనసాగుతోందన్నారు. ఎడిషన్ ఇన్‌చార్జి బీహెచ్‌వీ మంగేష్ మాట్లాడుతూ పాఠకులకు, పత్రికకు ఉన్నఅనుబంధాన్ని గుర్తుచేస్తూ లక్కీడ్రా ఉద్దేశాన్ని వివరించారు. అనంతరం లక్కీడ్రా ద్వారా విజేతలను ఎంపిక చేశారు. ఎస్పీ నరసింహకిశోర్, ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ బీఎం శ్రీనివాసరావు విజేతలను ప్రకటించారు. ఈ లక్కీడ్రాలో మొదటి బహుమతిగా మోటార్ సైకిల్, రెండో బహుమతిగా ఫ్రిజ్, మూడో బహుమతిగా టీవీ, ఇవి కాకుండా రూ.2 వేలు విలువ చేసే వంద గృహోపకరణ బహుమతుల విజేతలను ప్రకటించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సర్క్యులేషన్ మేనేజర్ బి.గోపాలకృష్ణ, యాడ్స్ మేనేజర్ పీవీ కృష్ణారావు, ఆంధ్రజ్యోతి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ ఎస్ఎస్ఎస్ సత్యనారాయణ, ఏబీఎన్ స్టాఫ్ రిపోర్టర్ రాజబాబు, స్టాఫ్ రిపోర్టర్ పి.రమేష్ నాగేంద్ర, ఆంధ్రజ్యోతి ఉద్యోగులు, పాఠకులు పాల్గొన్నారు.

100 కన్సొలేషన్ బహుమతుల విజేతలు వీరే..

1. ఏడిద భరతుడు, రాజమండ్రి
2. టి.సత్యవతి, రాజవొమ్మంగి
3. ఈతకోట నాగరాజు, మండపేట
4. బేహర వెంకటసుబ్బారావు, హుకుంపేట
5. ఆర్.ఎమ్.వి వెంకటరమణ, చీడిగ
6. గ్రంధి సత్యశ్రీ, రాజోలు
7. భాగ్య ఫ్యాబ్రిక్స్, కాకినాడ
8. ఎండీ ఖైరున్నసాబేగం, ఐ.పోలవరం
9. బి.సత్యవతి, రాజమండ్రి
10. కముజ సుబ్రహ్మణ్యం, చినకొత్తలంక
11. చెరుకూరి సాయిలక్ష్మీసూర్యకుమారి, గొల్లవిల్లి
12. జె.గణేష్, పెద్దాపురం
13. చుండ్రు వీవీ సత్యనారాయణ, రంగంపేట
14. సుంకర వెంకటరామమోహన్‌రావు, గేదెల్లంక
15 గేదెల శ్రీనివాస్, కపిలేశ్వరపురం
16. భూమా రామారావు, దూబచర్ల
17. వాసురెడ్డి కోటేశ్వరరావు, బొమ్మూరు
18. కల్వకోలను త్రినాధస్వామి, పెదగాడవల్లి
19. కల్లూరి సత్యప్రసాద్, కాకినాడ
20. జల మదన్‌మోహన్, రాజమండ్రి
21. తోట సత్యమూర్తి, కాకినాడ
22. గుబ్బల కీర్తిశ్రీ, రాజోలు
23. మానేపల్లి అబ్బాయిగిరి, కామనగరువు
24. కొర్రకోటి రిషిశ్రీచరణ్, అమలాపురం
25. వల్లూరి పీటర్, సామర్లకోట
26. డెక్క మానస, పెద్దాపురం
27. ఎం.కిషోర్, గోవిందపురం
28. ఎస్.సత్యనారాయణరెడ్డి, అనపర్తి
29. టి.లక్ష్మణరావు, కాకినాడ
30. కింతాడి జగన్నాథం, వాడపాలెం
31. నామాల అరుణకుమారి, రాజమండ్రి
32. జీడిగుంట సూర్యకుమారి, పెద్దాపురం
33. విజ్జర లక్ష్మీరత్నకుమారి, గోకవరం
34. గుణ్ణం శ్రీహరిరావు, రామచంద్రరావు
35. కె.సతీష్‌కుమార్, మండపేట
36. బొక్కా వెంకటేశ్వరరావు, సామర్లకోట
37. జట్ల నాగేశ్వరరావు, రావులపాలెం
38. కె.వి.రాఘవరావు, రాజమండ్రి
39. ఎ.ఎస్.ఎస్.మూర్తి, లూటుకుర్రు
40. లొల్ల విశ్వమోహన్‌రావు, రాజమండ్రి
41. నడిపల్లి సంధ్యరాణి, కోటపాడు
42. ముక్కవిల్లి కృష్ణ ప్రసాద్, కొవ్వూరు
43. కొయలమూడి సత్యదేవరాయ, నిడదవోలు
44. జి.వి.ఎస్.శర్మ, భట్నవిల్లి
45. జాలిం రాముడు, జార్జిపేట
46. తేలుకుంట జగన్నాధరావు, పోతవరం
47. లింగాల శ్రీరామచంద్రమూర్తి, కాకినాడ
48. కాకర్ల లక్ష్మీనారాయణ, వేట్లపాలెం
49. కె.నాగేశ్వరరావు, కాకినాడ
50. మద్దిపాటి సత్యనారాయణ, రంగంపేట
51. పెనుమళ్ళ సత్యవతి, కొత్తపేట
52. కముజు వెంకటస్వామి, కాట్రేనికోన
53. గంధవరపు శ్రీనివాసరావు, వాకలపూడి
54. జి.ఎస్.వి. సుబ్రహ్మణ్యం, రాజోలు
55. నందిక కనకరెడ్డి, కాకినాడ
56. పోతాబత్తుల శ్రీనివాసరావు, రాజమండ్రి
57. జి.మణికంఠ, రాజమండ్రి
58. కారింపూడి కృష్ణమోహన్‌రావు, ధవళేశ్వరం
59. కడి సూర్యప్రకాశ్‌రావు, విలసవిల్లి
60. గార్లపాటి గోపాలకృష్ణమూర్తి, ర్యాలి
61. కుర్రా శ్రీనివాసరావు, ఎం.చామవరం
62. దాట్ల దేవదానంరాజు, యానాం
63. తాడి రామకృష్ణ(బుజ్జి), మలికిపురం
64. కారుమూరి చిరంజీవి, యండగండి
65. టి.వేదంత వీరసాయి, పాలచర్ల
66. గెల్లి సూర్యనారాయణమూర్తి, రాజోలు
67. వంతల చిన్నారావు, అడ్డతీగల
68. పప్పుల మోక్షిత శ్రీనంద, బిక్కవోలు
69. ఆలపాటి రాజయోగం, రాజాంపాలెం
70. పుల్లి మధులత, నల్లజర్ల
71. తోరాటి చిరంజీవి చలపతిరావు, సంధిపూడి
72. కూచిమంచి నాగేంద్రప్రసాద్, అమలాపురం
73. కాద శ్రీరామకృష్ణ, తాటిపర్తి
74. పి.త్రినాథులు, అమలాపురం
75. పలుకూరి శ్రీరామ్, ధర్మవరం
76. జుత్తుక సాయి మౌనిక, ఇంద్రపాలెం
77. దాపర్తి రాంబాబు, చాగల్లు
78. ఆకోజు సురేష్‌బాబు, చింతూరు
79. బలుసు సత్యనారాయణమూర్తి, కాకినాడ
80. ఆరుమిల్లి రామన్న, శివకోటి
81. బండి లక్ష్మి, కొండెవరం
82. ఏడిద సత్యనారాయణ, పిఠాపురం
83. ఏలూరి సాయి జగన్నాథశ్రీ, యానాం
84. బుద్దరాజు సుబ్బరాజు, జగ్గంపేట
85. కరుటూరి సత్యనారాయణ, తాళ్లపాలెం
86. జి.ఆర్.ముత్తవల్లి, రాజమండ్రి
87. గుద్దాటి శ్రీహర్ష, ముమ్మిడివరం
88. గడా చిట్టి సూర్యం, చిన్నాయిగూడెం
89. గుత్తుల విజయలక్ష్మి, వేమగిరి
90. చెక్కా పాన్విత్, చొప్పెళ్ల
91. చప్పిడి స్వామి బాలరాజు, వేట్లపాలెం
92. కటికదల గంగరాజు, సోమేశ్వరం
93. పినపోతుల వెంకటనాగదేవి, అచ్యుతపురం
94. కె.సాహితీరమ్య, పెద్దాపురం
95. మోటేపల్లి శివరామమూర్తి, గోనాడ
96. కె.మహేష్‌బాబు, తాళ్లరేవు
97. పొట్లకాయల బంగారం, పిఠాపురం
98. దేవవరపు సాయిబాబు, చింతూరు
99. పెద్దింటి కళ్యాణి, ఓడలరేవు
100. యగ్నేష్ వడ్డి, తాటిపాక

వాడపల్లి వెంకన్న హుండీల ఆదాయం రూ.1.23 కోట్లు


శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో హుండీల్లో వచ్చిన కానుకలను లెక్కిస్తున్న దృశ్యం

10 గ్రాముల బంగారం,1.925 గ్రాముల వెండి లభ్యం

ఆత్రేయపురం, మార్చి 27 (ఆంధ్రజ్యోతి): కోనసీమ తిరుమల వాడపల్లి శ్రీవేంకటేశ్వర స్వామి ఆలయంలోని హుండీలను దేవదాయ శాఖ పర్యవేక్షణాధికారులు టీవీఎస్ఆర్ ప్రసాద్, బి.కిరణ్, బి.నరేంద్ర కుమార్ పర్యవేక్షణలో గురువారం తెరిచి లెక్కించారు. 31 రోజులకు ప్రధాన హుండీల ద్వారా రూ.96,99,132, అన్నప్రసాద హుండీల ద్వారా రూ.23,27,304... మొత్తం రూ.1,23,25,672 ఆదాయం లభించినట్టు ఆలయ ఉప కమిషనరు, కార్యనిర్వహణాధికారి నల్లం సూర్యచక్రధరరావు తెలిపారు. బంగారం 10 గ్రాములు, వెండి 1.925 గ్రాములు, పలు దేశాల విదేశీ కరెన్సీ నోట్లు 20 లభించాయి. క్షేత్ర పాలకుడు విశ్వేశ్వరస్వామి హుండీ ఆదాయం రూ.2,99,236 లభించింది. లెక్కింపులో గ్రామస్తులు, బ్యాంకు సిబ్బంది, శ్రీవారి సేవకులు, సిబ్బంది పాల్గొన్నారు.

డెల్టా కాలువలకు 10,700 క్యూసెక్కుల

నీరు విడుదల

ధవళేశ్వరం, మార్చి 27 (ఆంధ్రజ్యోతి): కాటన్ బ్యారేజ్ నుంచి డెల్టా కాలువకు 10, 700 క్యూసెక్కుల నీరు విడుదల అవుతోంది. 83 డ్యూటీలో తూర్పు డెల్టాకు 3,200 క్యూసెక్కులు, మధ్య డెల్టాకు 86 డ్యూటీలో 2వేల క్యూసెక్కులు, పశ్చిమ డెల్టాకు 84 డ్యూటీలో 5,500 క్యూసెక్కులు విడుదల చేస్తున్నారు. గురువారం గోదావరిలో నీటి లభ్యత 10,468 క్యూసెక్కులు ఉండగా ధవళేశ్వరం వద్ద నీటి మట్టం 9.50 అడుగులు నమోదైంది.

దేశ ప్రయోజనాలు, విదేశీ సందర్శకుల రక్షణకు

నూతన ఇమిగ్రేషన్ బిల్లు దోహదం

కాకినాడ ఎంపీ ఉదయ్‌శ్రీనివాస్



కలెక్టరేట్ (కాకినాడ), మార్చి 27 (ఆంధ్రజ్యోతి): దేశ ప్రయోజనాలను కాపాడడంతో పాటు విదేశీ సందర్శకుల రక్షణకు నూతన ఇమిగ్రేషన్ బిల్లు-2025 దోహదం చేస్తుందని కాకినాడ ఎంపీ ఉదయ్‌శ్రీనివాస్ తెలిపారు. కేంద్ర ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన ఇమిగ్రేషన్, ఫారినర్స్ బిల్లు-2025పై జరిగిన లోక్‌సభలో గురువారం చర్చలో ఆయన మాట్లారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ దార్శనిక నాయకత్వంలో నేడు దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించడంతో పాటు సాంస్కృతిక, ఆధ్యాత్మిక, ఆర్థిక అవసరాలకు నిలయంగా మారిందన్నారు. నూతన చట్టం ద్వారా దేశ భద్రత, నియంత్రణకు ప్రాధాన్యత ఇస్తూనే చట్టబద్ధమైన సందర్శకులకు భారంగా మారకూడదన్నారు. 2011 నుంచి భారత్‌కు వచ్చే విదేశీ విద్యార్థుల సంఖ్య దాదాపు 340 శాతం పెరిగిందన్నారు. క్లాజ్-9 ద్వారా మన దేశంలోని విద్యా సంస్థల్లో చేరే విదేశీ విద్యార్థుల సమాచారాన్ని తప్పనిసరిగా కేంద్రానికి అందించాల్సిన అవసరం ఉంటుందన్నారు. చట్టంలో ముఖ్యమైన క్లాజ్-5 ద్వారా దేశవ్యాప్తంగా జిల్లా ప్రధాన కార్యాలయాల్లో 108 ఇమిగ్రేషన్ చెక్‌పోస్టులు, 700 పైగా విదేశీయులు రిజిస్ట్రేషన్ కార్యాలయాలు ఏర్పాటు కానున్నాయన్నారు.

భక్తుల కొంగు బంగారం కాండ్రకోట నూకాలమ్మ

నేటి నుంచి 45 రోజులు జాతర మహోత్సవాలు... భక్తులకు ఏర్పాట్లలో నిమగ్నమైన ఆలయ సిబ్బంది, పోలీసు అధికారులు



పెద్దాపురం, మార్చి 27 (ఆంధ్రజ్యోతి): కోర్కెలు తీర్చే కల్పవల్లి, భక్తుల కొంగు బంగారం కాండ్రకోట నూకాలమ్మ అమ్మవారి జాతర మహోత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు ఆలయ కమిటీ సభ్యులు, దేవదాయ శాఖ, పోలీసు అధికారులు ఏర్పాట్లలో నిమగ్నమయ్యారు. ఈ నెల 28 నుంచి ఏప్రిల్ 11 వరకు సుమారు 45 రోజుల పాటు జాతర మహోత్సవాలు నిర్వహిస్తామని ఆలయ కార్యనిర్వాహణాధికారి సౌజన్య తెలిపారు. ఆలయాన్ని విద్యుద్దీపాలతో సర్వాంగసుందరంగా అలంకరించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఆలయ అధికారులు, ఎస్డీపీవో శ్రీహరిరాజు పర్యవేక్షణలో ఎస్ఐ వి.మౌనిక, పోలీసు సిబ్బంది ఏర్పాట్లు చేస్తున్నారు. అధిక సంఖ్యలో అమ్మవారి దర్శనానికి వచ్చే భక్తుల సౌకర్యార్థం ఆలయ ప్రాంగణంలో బారికేడ్లు ఏర్పాటు చేశారు. పలు స్వచ్ఛంద సంస్థల సహాయ సహకారాలతో చంటి పిల్లలకు పాలు, మజ్జిగ, మంచి నీరు సరఫరా చేయనున్నారు. యాత్రికుల కోసం ప్రత్యేక రవాణా సదుపాయాలు కల్పించారు. ముఖ్య అతిథిగా పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్పతో పాటు పలువురు పలువురు ప్రముఖులు హాజరవుతారని ఈవో తెలిపారు. ప్రత్యేక ఆకర్షణగా పలు సాంస్కృతిక ప్రదర్శనలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలతో పాటు జాతర రోజున మ్యూజికల్ బ్యాండ్, కళ్లు మిరుమిట్లు గొలిపే బాణసంచా ఏర్పాటు చేశారు. అమ్మవారికి అమావాస్య నాడు జాతర, మహా నైవేద్యం చెల్లింపు, బద్ది కడుగు ఉత్సవం నిర్వహిస్తారు. ఉగాది పర్వదినం రోజున సంప్రదాయం ప్రకారం అమ్మవారి దర్శనానికి అనుమతించమని ఈవో చెప్పారు. భక్తులు అమ్మవారిని దర్శించుకుని అమ్మవారి కృపకు పాత్రులు కావాలని ఆలయ కమిటీ సభ్యులు, అధికారులు కోరారు.

పారిశుధ్య నిర్వహణపై

సీఎంవో నుంచి ఫోన్

హెల్త్ సిబ్బందిపై మండిపడ్డ కాకినాడ కమిషనరు భావన

గత రెండు రోజులుగా శానిటరీ ఇన్‌స్పెక్టర్లతో ఏడీసీ, హెల్త్ ఆఫీసర్ సమావేశాలు

క్రమశిక్షణ చర్యలు తప్పవంటున్న అధికారులు

తమ సెక్షన్ నుంచి రూపాయి ఇచ్చేది లేదంటూ బ్లాక్‌మెయిల్ చేస్తున్న ఇన్‌స్పెక్టర్లు

కార్పొరేషన్ (కాకినాడ), మార్చి 27 (ఆంధ్రజ్యోతి): మున్సిపాల్టీల్లో పారిశుధ్య నిర్వహణపై నగరపాలక సంస్థలు, మున్సిపాల్టీలు, నగర పంచాయతీల్లోని ప్రజలకు అమరావతి నుంచి ఇంటిగ్రేటెడ్ వాయిస్ రికార్డింగ్ సిస్టమ్ (ఐవీఆర్ఎస్) ద్వారా వచ్చిన కాల్స్‌కి వారిస్తున్న సమాధానం ద్వారా పారిశుధ్యానికి పర్సంటేజ్ ఇస్తారు. కాకినాడలో పారిశుధ్యం పర్సంటేజ్ తగ్గడంతో ముఖ్యమంత్రి కార్యాలయం (సీఎంవో) నుంచి కాకినాడ కార్పొరేషన్ అధికారులకు ఫోన్ వచ్చింది. పరిస్థితి మెరుగుపరుచుకోవాలని సూచించారు. దీంతో కమిషనరు భావన హెల్త్ సెక్షన్ సిబ్బందిపై మండిపడ్డారు. ఆ బాధ్యతలను అదనపు కమిషనరు సుధాకర్‌కి అప్పగించారు. ఏడీసీ, హెల్త్ ఆఫీసర్ పృథ్వీచరణ్ గత రెండు రోజులుగా శానిటరీ ఇన్‌స్పెక్టర్లతో సమావేశాలు నిర్వహిస్తూ పారిశుధ్యం మెరుగుపడకపోతే క్రమశిక్షణ చర్యలు తప్పవంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. పారిశుధ్య నిర్వహణపై స్థానికంగా కూడా పలు విమర్శలు వస్తుండడంతో ఇదే అదనుగా సీఎంవో నుంచి ఫోన్‌కాల్ రావడంతో అధికారులు సీరియస్‌గా తీసుకున్నారు. సర్వీస్ రూల్స్ లేని కారణంగా ఎటువంటి ట్రాన్స్‌ఫర్లు లేకపోవడంతో పాతుకుపోయిన శానిటరీ ఇన్‌స్పెక్టర్లు అధికారులకే అల్టిమేటం జారీ చేశారు. కార్పొరేషన్ పరిధిలో జరిగే ఏ కార్యక్రమాలకైనా, మరి ఏ ఇతర అవసరాలకైనా సెక్షన్ నుంచి రూపాయి ఇచ్చేది లేదంటూ అధికారులను ఇన్‌స్పెక్టర్లు బ్లాక్‌మెయిల్ చేస్తున్నట్టు సమాచారం. దీనిపై ఉన్నతాధికారులు ఎలా స్పందిస్తారో చూడాలి.

ఆర్అండ్‌బీ ఇంజనీర్లపై

విచారణకు ఆదేశం

పిఠాపురం, మార్చి 27 (ఆంధ్రజ్యోతి): రోడ్డు నిర్మాణంలో నాణ్యతా ప్రమాణాలు పాటించని ఆర్అండ్‌బీ ఇంజనీరింగ్ అధికారులపై విచారణకు రాష్ట్ర ప్రభుత్వం ఆదేశించింది. ఈ మేరకు గురువారం రాత్రి ఆర్అండ్‌బీ శాఖ ముఖ్య కార్యదర్శి కాంతిలాల్ దండే జీవో నెం.141 జారీ చేశారు. పిఠాపురం-ధర్మవరం మధ్య ఆర్అండ్‌బీ రహదారి విస్తరణ, పునర్నిర్మాణ పనులపై 2021లో విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు తనిఖీలు నిర్వహించి పలు లోపాలను గుర్తించారు. నిర్మాణంలో నాణ్యతా ప్రమాణాలు పాటించలేదని వెల్లడైంది. విజిలెన్స్ అధికారుల నివేదిక ఆధారంగా అప్పటి ఆర్అండ్‌బీ ఈఈ పి.మురళీకృష్ణ, డీఈఈ కేఎస్ రాఘవరావు, ఏఈఈ పి.అశ్రితలపై అభియోగాలు నమోదు చేశారు. దీనిపై విచారణకు విజయవాడ ఆర్అండ్‌బీ క్వాలిటీ కంట్రోల్ ఎస్ఈ జీవీ భాస్కరరావును విచారణాధికారిగా నియమిస్తూ ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. రెండు నెలల్లోగా విచారణ పూర్తి చేసిన నివేదిక అందజేయాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

దొమ్మేరులో వ్యక్తి దారుణ హత్య



కొవ్వూరు మండలం దొమ్మేరులో అతి కిరాతకంగా జరిగిన హత్య సంచలనంగా మారింది. దొమ్మేరు గ్రామానికి చెందిన పెండ్యాల ప్రభాకరరావు(47) గత కొంతకాలంగా కొవ్వూరు పట్టణంలో నివాసం ఉంటున్నాడు.గతంలో పెరల్స్ ఏజెంట్‌గా పని చేసేవాడు..అది మూసేయడంతో గత ఆరేళ్లగా వేస్టేజ్ ఆయుర్వేద ప్రొడక్ట్స్ ఏజెంటుగా పని చేస్తున్నాడు. ఇంటి వద్దే స్టాక్ పాయింట్ నిర్వహిస్తున్నాడు. ఈ నెల 26వ తేదీ రాత్రి సుమారు 8 గంటల సమయంలో ఇంటి నుంచి బయటకు వెళ్లిన మృతుడు దొమ్మేరు శివారు డ్రాగన్ ఫ్రూట్ తోటల్లో అత్యంత దారుణంగా హత్యకు గురయ్యాడు. తల వెనుక, మెడపై, కుడి చేతిపై కత్తితో సుమారు 7 చోట్ల నరికి హత్య చేశారు. కుడిచేతి మణికట్టు వద్ద కత్తితో నరికి వేసి చేతివేళ్ల గుత్తిని మాయం చేశారు.

- కుడిచేతి వేళ్ళ గుత్తి మాయం
- ఏడుచోట్ల కత్తితో నరికేసిన వైనం
- పోలీసులకు చిక్కని ఆయుధం
- సీసీ ఫుటేజీ..సెల్‌ఫోన్ ఆధారంగా దర్యాప్తు



సంఘటనా స్థలాన్ని పరిశీలిస్తున్న కొవ్వూరు డీఎస్పీ దేవకుమార్



మృతుడు పెండ్యాల ప్రభాకరరావు(ఫైల్)

కొవ్వూరు, మార్చి 27 (ఆంధ్రజ్యోతి) : తూర్పుగోదావరిజిల్లా కొవ్వూరు మండలంలోని దొమ్మేరు సంతమార్కెట్ నుంచి నందమూరు వెళ్లే రోడ్‌లో ఎన్‌హెచ్ బైపాస్ అండర్‌పాస్ సమీపంలోని నీరుకొండ శేషగిరిరావుకు చెందిన డ్రాగన్ ఫ్రూట్స్‌తోటలో ప్రభాకరరావు మృతదేహాన్ని గురువారం ఉదయం గుర్తించిన రైతు పోలీసులకు సమాచారం అందించారు. కొవ్వూరు డీఎస్పీ జి.దేవకుమార్, పట్టణసీఐ పి.విశ్వం, ఎస్‌ఐ కె.జగన్మోహనరావు సంఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. క్లూస్‌టీమ్, డాగ్ స్క్వాడ్‌లను రప్పించి ఆధారాలను సేకరించారు. డాగ్‌లు పరిసర పంటల పొలాల్లో తిరుగుతూ స్పీడ్ హైవే అండర్‌పాస్ వరకు వెళ్లి వెనక్కి వచ్చేశాయి. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కొవ్వూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించా రు. సీసీ కెమెరా ఫుటేజీ, సెల్‌ఫోన్ కాల్స్ ఆధారంగా దర్యాప్తు ప్రారంభించారు. కత్తితో దాడి జరిగే సమయంలో చేయ్యి అడ్డుపెట్టాడాలేక కావాలనే చేతి గుత్తిని తీసుకువెళ్లారా అనే విషయమై పోలీసులు విచారణ చేస్తున్నారు. హత్య జరిగిన పరిసర ప్రాంతాల్లో చేతి వేళ్ల, హత్యకు ఉపయోగించిన ఆయుధాల కోసం పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు. హత్యకు వివాహేతర సంబంధమా లేక మరే ఇతర కారణమైనా ఉందా అని వివిధ కోణాల్లో పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు. హత్యకు గల కారణాలు పూర్తిస్థాయిలో తెలియాల్సి ఉన్నాయి.ఈ విషయం కుటుంబీ కులకు తెలియడంతో కన్నీటి పర్యంతం అయ్యారు. మృతుడికి భార్య అనంతలక్ష్మి, కుమార్తె శ్రీవల్లీ ఉన్నారు. ఇటీవల కుమార్తెకు వివాహమైంది. ఉగాది పండుగను పురస్కరించుకుని అల్లుడు తారక్‌రెడ్డి గురువారం ఉదయం ఇంటికి వచ్చాడు. విషయం తెలియడంతో సంఘటనా స్థలానికి చేరుకుని బంధువులకు సమాచారం అందజేశారు. మృతుడి ఒంటిపై బంగారు గొలుసు, బంగారు కడియం, చేతికి బంగారు ఉంగరాలు 4 ఉండేవని ఫిర్యాదులో పేర్కొన్నారు. ప్రభాకరరావుకు ఎవరో ఫోన్ చేసి బయటకు రప్పించారని, 8-30 గంటల నుంచి ఫోన్ స్విచ్ఛాఫ్ వస్తుందని కుటుంబీకులు తెలుపుతున్నారు.భార్య పెండ్యాల అనంతలక్ష్మి ఫిర్యాదు మేరకు హత్య కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు పట్టణ సీఐ పి.విశ్వం తెలిపారు.హత్య జరిగిన సంఘటనా స్థలాన్ని అడిషనల్ ఎస్పీ ఏ.వి.వి. సుబ్బరాజు పరిశీలించి సూచనలు చేశారు.కేసు దర్యాప్తులో రూరల్ సీఐ కె.విజయ్‌బాబు, దేవరపల్లి సీఐ డి.నాగేశ్వరనాయక్, కొవ్వూరు పట్టణ, మండలం, దేవరపల్లి ఎస్‌ఐలు పాల్గొన్నారు.

ఆర్‌డీవో కార్యాలయం వద్దకు అని చెప్పి వెళ్లి

ప్రభాకరరావు ఆర్‌డీవో కార్యాలయం వద్దకు వెళుతున్నానని చెప్పారని కుటుంబీకులు చెబుతున్నారు. అయితే రాత్రి దొమ్మేరు తోటల వద్దకు ఎందుకు వెళ్లారనేది అనుమానా స్పదంగా మారింది. మృతుడి యాక్టివా కూడా రోడ్డు పక్కగా పార్క్‌చేసి ఉండడం పలు అనుమానాలకు తావిస్తోంది. మృతుడిపై సంఘటనా స్థలంలోనే దాడి చేసినట్టు పోలీసులు గుర్తించారు. డాగ్ స్క్వాడ్ కూడా ఎక్స్‌ప్రెస్ హైవే వరకూ వెళ్లడంతో హత్యకు పాల్పడిన వారు అటుగా పారిపోయి ఉంటారని పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. రాత్రి 8 గంటల సమయంలో మృతుడికి చివరగా ఫోన్ చేసింది ఎవరనే దానిపై దర్యాప్తు చేస్తున్నారు.

ఫార్మాలజిస్ట్ ఆత్మహత్యాయత్నం కేసులో

నిందితుడు దీపక్ అరెస్ట్

- ఇంకా బాధితులెవరైనా ఉంటే సమాచారం ఇవ్వండి
- వివరాలు గోప్యంగా ఉంచుతాం : డీఎస్పీ భవ్య కిశోర్
- నిలకడగా బాధిత యువతి ఆరోగ్యం : వైద్యులు



కేసు వివరాలు తెలుపుతున్న డీఎస్పీ భవ్య కిశోర్, చిత్రంలో సీఐ బాజీలాల్, ఎస్ఐ శివప్రసాద్

రాజమహేంద్రవరం, మార్చి 27(ఆంధ్రజ్యోతి): కిమ్స్ బొల్లినేని ఆస్పత్రిలో ఫార్మాలజిస్ట్ గా పనిచేస్తున్న నల్లపు నాగాంజలి ఆత్మహ త్యాయత్నం కేసులో నిందితుడిని పోలీసులు గురువారం అరెస్టు చేశారు. సౌత్‌జోన్ డీఎస్పీ ఎస్. భవ్యకిశోర్ వివరాలను వెల్లడించారు. ఏలూరు జిల్లా జీలుగుమిల్లి మండలం రౌతుగూడెం గ్రామానికి చెందిన నల్లపు దుర్గారావుకు మార్తె నాగాంజలి వికాస్ ఫార్మసీ కళాశాలలో ఫార్మ్-డి ఫైనలియర్ చదువుతోంది. ప్రకాశనగర్‌లోని కిమ్స్ బొల్లినేని ఆస్పత్రిలో 9నెలల నుంచీ ఫార్మాలజిస్ట్‌గా పనిచేస్తోంది. అదే ఆస్పత్రిలో ఏజీఎం/మెడికల్ కోఆర్డినేటర్‌గా పనిచేస్తున్న దువ్వాడ మాధవరావు దీపక్ కార్యాలయం పక్కన ఉన్న ఒక గదిలో ఉంటోంది. పది రోజుల కిందట యువతి తండ్రి దుర్గారావు కు మార్తె గదికి వెళ్లిన సమయంలో ఆమె నీరసంగా ఉండడం గమనించి ప్రశ్నించారు. దీపక్ అనే వ్యక్తి తనను ప్రేమ పేరుతో మోసగించి వేధింపులకు పాల్పడుతున్నట్టు తండ్రి ఫిర్యాదులో పేర్కొన్నారని చెప్పారు. ఇదిలావుండగా ఈ నెల 23న నాగాంజలి కళ్లు తిరిగి పడిపోయిందని తండ్రి ఫోన్ చేయగా బంధువులతో కలిసి వచ్చి చూడగా అపస్మారక స్థితిలో ఉందన్నారు. ఆమె గదిలోని డైరీలో లభించిన సూసైడ్ నోట్‌లో దీపక్ తనను మోసగించాడని.. అతడి టార్చర్ భరించలేక వేక్యూనోరియం బ్రోమైడ్ 10 ఎంజీ ఇంజక్షన్ తీసుకున్నానని.. తన చావుకు అతడే కారణమని రాసినట్టు తెలిపారు. మృతురాలి తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దీపక్‌ని నిందితుడిగా గుర్తించామని డీఎస్పీ తెలిపారు. అతడు పరారీలో ఉండడంతో ఎస్పీ నరసింహకిశోర్ ఆదేశాలతో ప్రకాశం నగర్ సీఐ ఆర్ఎస్‌కే బాజీలాల్ నేతృత్వంలో ప్రత్యేక పోలీసు బృందాన్ని ఏర్పాటుచేసి నిఘా పెట్టామన్నారు. తమకు అందిన సమాచారంతో నిందితుడు దీపక్‌ని గురువారం ఉదయం రాజమహేంద్రవరంలో సీఐ బాజీలాల్ అరెస్టు చేశారన్నారు. మహిళలు, యువతులు, బాలికలకు ఏవైనా ఇలాంటి తీవ్రమైన సమస్యలు ఉంటే వెంటనే పోలీసులకు తెలియజేస్తే తగుచర్యలు తీసుకుంటామన్నారు. బాధితుల వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు. ఆత్మహత్య వంటి నిర్ణయాలు తీసుకోవద్దన్నారు. దీపక్ బాధితులు ఇంకా ఎవరైనా సమస్యలు ఎదుర్కొని ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. బాధితురాలు, నిందితుడి సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నామన్నారు. బాధితురాలి ఫోన్‌లో డేటా డిలీట్ చేశారనే అనుమానాలు వ్యక్తంచేస్తున్నారని..సెల్‌ఫోన్లను ఫోరెన్సిక్ సైన్సు ల్యాబ్‌కి పంపించామని చెప్పారు. ఒకవేళ అలాంటిది ఏమైనా జరిగినా డేటాను రిట్రీవ్ చేయిస్తామన్నారు. కేసులో ప్రతిభచూపిన సీఐ బాజీలాల్, ఎస్ఐ ఎస్.శివప్రసాద్, పీసీలు వి. శివప్రసాద్, జే.ఈశ్వరరావును ఎస్పీ నరసింహకిశోర్ అభినందించి రివార్డులు ప్రకటించారు.

కండీషన్ సీరియస్‌గానే ఉంది

● డాక్టర్ దీపక్

రాజమహేంద్రవరం సిటీ, మార్చి 27(ఆంధ్రజ్యోతి): ఆసుపత్రిలో ఐసీయూలో చికిత్స పొందుతున్న అంజలి పరిస్థితి విషమంగానే ఉందని కిమ్స్ బొల్లినేని ఆసుపత్రి జనరల్ మెడిసిన్ వైద్యుడు దీపక్ తెలిపారు. ఈ మేరకు గురువారం డాక్టర్ రామరాజుతో కలిసి ఆయన వివరాలు వెల్లడించారు. అంజలి బ్రెయిన్‌కి రక్తసరఫరా తగ్గడం వల్ల డ్యామేజీ అయ్యిందని, బ్రెయిన్‌డెడ్ కాలేదని చెప్పారు. రికవరీ అవకాశాలు చాలా తక్కువ ఉన్నాయని, కండీషన్ సీరియస్‌గానే వుందన్నారు. వైద్యసేవలు అందిస్తున్నామన్నారు. మరోపక్క అంజలి ఆరోగ్యంగా రావాలని తల్లిదండ్రులు, బంధువులు ఆసుపత్రివద్ద పడిగాపులు గాస్తున్నారు.

పురుగుల మందు తాగి మహిళ ఆత్మహత్య



నాయుడు లక్ష్మి

ముమ్మిడివరం, మార్చి 27 (ఆంధ్రజ్యోతి): అనారోగ్యంతో ఇబ్బంది పడుతున్న ఓ వృద్ధురాలు జీవితంపై విరక్తి చెంది పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడింది. అంబేడ్కర్ కోనసీమ జిల్లా ముమ్మిడివరం మండలం గేదెల్లంక పంచాయతీ హనుమాన్ సెంటర్‌కు చెందిన నాయుడు లక్ష్మి (74) బుధవారం ఈ అఘాయిత్యానికి పాల్పడింది. అల్సరు వ్యాధితో గత ఐదేళ్లగా బాధపడుతున్న ఆమె ఎన్ని మందులు వాడినా తగ్గకపోవడంతో ఆమె భర్త పట్టాభి పెరాలసిస్ వ్యాధితో మంచానికి పరిమితమవ్వడం, ఇద్దరు కుమారుల్లో చిన్న కుమారుడు రామకృష్ణ గుండెపోటుతో మృతిచెందడం వంటి వాటితో విరక్తి చెందిన లక్ష్మీ బుధవారం పురుగులమందు తాగి అపస్మారక స్థితికి లోనవ్వడంతో బంధువులు ఆమెను అమలాపురం కిమ్స్ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతిచెందింది. ఈమె గతంలో గేదెల్లంక ఎంపీటీసీగా పనిచేశారు. ఈ మేరకు ముమ్మిడివరం ఎస్ఐ బి.జ్వాలాసాగర్ కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు.

ట్రాక్టర్ కింద పడి వ్యక్తి మృతి

రౌతులపూడి, మార్చి27(ఆంధ్రజ్యోతి) రాజవరం గ్రామానికి చెందిన దార్ల వీరాచార్యులు(65) మృతి చెందాడు. సైకిల్ పై వేళ్లుతున్న సమయంలో ట్రాక్టర్ ట్రక్కు ఢీకోనడంతో ట్రాక్టర్ కిందపడి మృతి చెందాడు. మృతిడికి భార్య ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. పోలీస్‌లు కేసు నమోదు చేసారు. పోస్టుమార్టం నిమిత్తం తుని ఏరియా ఆసుపత్రికి తరలించారు.

లాడ్జిలో వ్యక్తి మృతి



ప్రతీప్ మృతదేహం

కాకినాడ క్రైం, మార్చి 27 (ఆంధ్రజ్యోతి): కాకినాడ బాలాజీ చెరువు సెంటర్లోని ఓ లాడ్జిలో ఓ వ్యక్తి మృతి చెందిన ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసారు. వివరాలు ఇలా వున్నాయి... కృష్ణా జిల్లా రాయనగరం గ్రామానికి చెందిన పాతపాటి ప్రతీప్ (41) బాంబినో సేమ్యా కంపెనీలో ఏరియా సేల్స్ మేనేజర్ గా పని చేస్తున్నా డు. కాకినాడలో ఉన్న డిస్ట్రిబ్యూటర్లను కలిసేందుకు నెలలో రెండుసార్లు వస్తుంటాడు. ఈ క్రమంలో బుధవారం మధ్యాహ్నం కాకినాడ వచ్చి వసుధ లాడ్జిలో దిగాడు. బుధవారం రాత్రి గదిలో మద్యం సేవించాడు. ఉదయం రూమ్ బోయ్ చూసేసరికి విగతజీవిగా పడి ఉన్నాడు. అతడు గుండె పోటుతో మరణించి ఉంటాడని పోలీసులు ప్రాథమిక నిర్ధారణకు వచ్చారు. కాకినాడ వన్ టౌన్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

రైల్వే సేఫ్టీ ఉన్నతాధికారి సందర్శన



రైల్వే భద్రతా విభాగాలను పరిశీలిస్తున్న భద్రతా ఈడీ త్రిపాఠి

సామర్లకోట, మార్చి 27 (ఆంధ్రజ్యోతి): రైల్వే బోర్డు కార్యనిర్వాహక సంచాలకుడు (భద్రత) అధికారి డీఎం త్రిపాఠి (న్యూఢిల్లీ) గురువారం కాకినాడజిల్లా సామర్లకోట రైల్వేస్టేషన్ పరిధిలో పలు భద్రతా విభాగాలను పరిశీలించి భద్రతా చర్యలకు ఇస్తున్న ప్రాధాన్యతాక్రమాన్ని స్వయం గా తెలుసుకున్నారు. సిగ్నలింగ్, టెలికమ్యూని కేషన్ అంశాల్లో నూతన పద్ధతులను ఏ రీతిలో అమలు చేస్తున్నారో తెలుసుకున్నారు. ప్రయా ణికుల భద్రతకు పటిష్ట వ్యవస్థలో భాగంగా కవచ్‌ను ఇటీవలి కాలంలో అమలు చేస్తుండడంతో దాదాపు ప్రమాదాలకు ఎర్రజెండా పడిన ట్లైంది. దక్షిణమధ్య రైల్వేలో విజయవంతంగా అమలు చేస్తున్న కవచ్ భద్రతా వ్యవస్థ ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో విస్తరించి ఉన్న 130 కిలోమీటర్ల మేర రైలు ట్రాక్ వెంబడి భద్రతా చర్యల పనితీరుపై ఈడీ త్రిపాఠి పరిశీలించి సం తృప్తి వ్యక్తం చేశారు. అంతకుముందు సామ ర్లకోట రైల్వేస్టేషన్లో ప్రత్యేక రైలు దిగిన ఈడీకి సామర్లకోట రైల్వే సూపరింటెండెంట్ ఎం.రమే ష్ మొక్క అందించి సాదరంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా సామర్లకోట రైల్వేస్టేషన్ పరిధిలో వివిధ శాఖల అధిపతులు, సిబ్బంది పాల్గొన్నారు.

అనాథ శవానికి అంత్యక్రియలు



అనాథ శవానికి అంత్యక్రియలు నిర్వహిస్తున్న సుబ్బారావు తదితరులు

అంబాజీపేట, మార్చి 27(ఆంధ్రజ్యోతి): అంబేడ్కర్ కోనసీమజిల్లా పుల్లేటికుర్రు శివారు చినలంక వద్ద గుర్తుతెలియని వాహనం ఢీకొని గుర్తుతెలియని మహిళ మృతి చెందింది. మతిస్థిమితంలేని ఈ మహిళ కోసం ఎవ్వరూ రాకపోవడంతో మాచవరం నాగాబత్తుల సాహేబ్ మోమోరియల్ ట్రస్టు చైర్మన్ నాగాబత్తుల సుబ్బారావు తన సొంత ఖర్చులతో పోలీసుల సమక్షంలో అంత్యక్రియలు నిర్వహించారు. యలమించిలి బుచ్చిబాబు, సత్యాల కొండలరావు, నాగాబత్తుల మధుబాబు సహకారంతో ప్రత్యేక వాహనంలో తీసుకుని వెళ్లి అంత్యక్రియలు నిర్వహించారు. కాగా గతంలో సుబ్బారావు ఇద్దరు అనాథలు మృతిచెందగా వారికి ట్రస్టు తరుపున అంత్యక్రియలు నిర్వహించారు. దీంతో వారి సేవలను ఎస్ఐ కె.చిరంజీవితోపాటు పలువురు అభినందించారు.

జి.అగ్రహారంలో డెంగ్యూ కేసు నమోదు

● అప్రమత్తమైన అధికారులు

● గ్రామంలో ముమ్మరంగా పారిశుధ్య పనులు



గంగలకుర్రులో పారిశుధ్య పనులు చేపడుతున్న సిబ్బంది

అంబాజీపేట, మార్చి 27(ఆంధ్రజ్యోతి): డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమజిల్లా అంబాజీపేట మండలం గంగలకుర్రు అగ్రహారం పరిధిలోని దంగేటివారిపాలెంలో ఓ డెంగ్యూ కేసు నమోదైం ది. గ్రామానికి చెందిన రాయుడు పద్మ రెండు వారాల క్రితం అయినవిల్లి మండలం చింతనలంక కూలి పనికి వెళ్లింది. అయితే జ్వరం రావడంతో ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో వైద్యం చేయించారు. జ్వరం తగ్గకపోవడంతో ఆమె బంధువులు కొత్తపేట సీహెచ్‌సీలో వైద్యం చేయించారు. అయితే మధ్య లో ఆమెకు చికెన్‌పాక్స్ రావడంతో మందులు వాడటం మానేసింది. దీంతో ఆమెకు జ్వరం విపరీతంగా రావడంతో కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ పద్మకు వైద్య పరీక్షలు నిర్వహించి డెంగ్యూగా నిర్ధారించారు. దీంతో అప్రమత్తమైన అధికారులు అంబాజీపేట పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ కేఎన్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో సీహెచ్‌వో బి.అప్పారావు, వైద్య సిబ్బంది, పంచాయతీ కార్యదర్శి ఎన్.మౌనిక ఆ ప్రాంతాన్ని పరిశీలించారు. సర్పంచ్ దొంగ నాగేశ్వరరావు ఆ ప్రాంతం లో ముమ్మరంగా పారిశుధ్య పనులు చేపట్టారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఆ ప్రాంతంలో ప్రత్యేక వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశా రు. మురుగునిల్వ లేకుండా చూసుకోవాలని, పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని సీహెచ్‌వో అప్పారావు సూచించారు.

కాకినాడ జిల్లా ఎస్పీని ఆశ్రయించిన ప్రేమజంట

కాకినాడ క్రైం, మార్చి 27 (ఆంధ్రజ్యోతి) : ప్రేమించుకుని పెద్దలను ఎదిరించి ప్రేమ వివాహం చేసుకున్నామని, తమ కుటుంబ స భ్యుల నుంచి ఎటువంటి ఇబ్బందులు లేకు ండా రక్షణ కల్పించాలని కోరుతూ నూతన వధూవరులు కాకినాడ జిల్లా ఎస్పీని కోరారు. గురువారం కాకినాడ జిల్లాపోలీసు కార్యాలయానికి వెళ్లి ఈ మేరకు వినతిపత్రం అందించారు. డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమజిల్లా పి.గన్నవరానికి చెందిన దూనబోయిన ఉమ, కాకినాడజిల్లా ప్రత్తిపాడు మండలం ధర్మవరానికి చెందిన గుడాల చైతన్యవీర్ నాలుగేళ్లుగా ప్రేమించుకుని గురువారం ప్రేమ వివాహం చేసుకున్నారు. తాము మేజర్లమని, సామాజికపరంగా వేర్వేరు కులాలు కావడంతో పెళ్లికి పెద్దలు అంగీకరించకపోవడంతో వేరే గత్యంతరం లేక వివాహం చేసు కున్నామన్నారు. తామిద్దరం ఇష్టపూర్వకంగా ప్రేమ వివాహం చేసుకున్నామని ఇరు కుటుంబాల నుంచి ప్రాణ రక్షణ కల్పించాలని ఎస్పీని కోరారు. రెండు కుటుంబాలతో మాట్లాడి తగిన చర్యలు తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చారు.

టి.కొత్తపల్లి సొసైటీలో నిధులు స్వాహా

● రైతుల ఫిర్యాదుతో విచారణకు ఆదేశం

ఐ.పోలవరం, మార్చి 27(ఆంధ్రజ్యోతి): టి.కొత్తపల్లి సొసైటీలో నిధుల స్వాహాపై రైతులు ఆగ్రహావేశాలు వ్యక్తం చేస్తున్నారు. రైతులకు సేవలందించాల్సిన సొసైటీలు అవినీతి సంఘాలుగా తయారయ్యాయి. ఐ.పోలవరం మండలం టి.కొత్తపల్లి సొసైటీలో జరిగిన అవినీతి బాగోతాన్ని రైతులే స్వయంగా బట్టబయలు చేసి ఆ శాఖ ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశారు. సొసైటీలో కార్యదర్శిగా పనిచేస్తున్న కె.తిరుమలకుమార్ నిధులు స్వాహా చేశారని రైతులు తీవ్ర ఆరోపణలు చేస్తున్నారు. గురువారం జరిగిన సర్వసభ్య సమావేశంలో అవినీతి అక్రమాలపై రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. సమావేశానికి హాజరైన సహకార సంఘం అధికారి వెంకటనారాయణ ఎదుట నిధుల స్వాహా బాగోతంపై రైతులు మండిపడ్డారు. సుమారు రూ.20లక్షల సొసైటీ నిధులతో పాటు రైతులకు జమ చేయాల్సిన మూడు శాతం వడ్డీ రాయితీ నిధులను కార్యదర్శి పక్కదారి పట్టించారని రైతులు ఆరోపించారు. రైతుల రుణాలు కట్టించుకోవడంలో కూడా అక్రమాలు చోటుచేసుకుంటున్నాయని వ్యాఖ్యానించారు. సొసైటీ అక్రమాలపై రైతులు ఎమ్మెల్యే దాట్ల బుచ్చిబాబుకు ఫిర్యాదు చేశారు. దీనిపై మురమళ్ళ డీసీసీబీ మేనేజర్ మనోహర్‌ను వివరణ కోరగా సొసైటీలో అక్రమాలు జరిగాయని రైతులు లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేశారన్నారు. దీనిపై సూపర్‌వైజర్ సుంకర శ్రీరామ్‌కుమార్‌ను విచారణకు ఆదేశించామన్నారు. నివేదిక అనంతరం చర్యలు ఉంటాయన్నారు.

మన్యం సమస్యలపై సీఎంకి ఎమ్మెల్యే శిరీష వినతి

● రంప నియోజకవర్గంలో నిర్వాసితుల సత్వర న్యాయానికి చంద్రబాబు భరోసా



చంద్రబాబుతో రంప ఎమ్మెల్యే శిరీష

రంపచోడవరం, మార్చి27(ఆన్‌లైన్): మన్యం సమస్యలపైనా, పోలవరం నిర్వాసితుల సమస్యల పైనా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సానుకూలంగా స్పందించి రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీషదేవికి భరోసా ఇచ్చారు. గురువారం పోలవరం వచ్చిన ముఖ్యమంత్రిని ఎమ్మెల్యే శిరీష కలిసి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా రంపచోడవరం నియోజకవర్గంలోని పలు సమస్యలపైనా, పోలవరం నిర్వాసితుల పునరావాస సమస్యలపైనా విన్నవించారు. ఆయా సమస్యలను పరిష్కరిస్తామని చంద్రబాబు పేర్కొన్నారు. అనంతరం నిర్వాసితులతో సమా వేశమైన ఆయన గత ఐదేళ్లలో పోలవరం ప్రగతి నిలిచిపోవడం, నిర్వాసితుల పరిహారం, పునరావాసం అంశాలను సైతం జగన్ ప్రభుత్వం పట్టించుకోకపోవడం వంటి అంశాలను ఆయన నిర్వాసితు లతో ప్రస్తావించారు. పోలవరం నిర్మాణ పనుల తోపాటు పునరావాస చర్యల ప్రగతిని కూడా సమాంతరంగా సమీక్షిస్తామని, నిర్వాసితులకు అందించాల్సిన పునరావాస ప్యాకేజీని కూడా పెద్ద ఎత్తున కూటమి ప్రభుత్వం నేరుగా నిర్వాసితుల ఖాతాల్లోకి చెల్లించామని చంద్రబాబు అన్నారు. జగన్ మాదిరిగా కల్లబొల్లి కబుర్లను చెప్పి నిర్వాసితులను మోసంచేసే పాలనలే దని ఆయన పేర్కొన్నారు.

హెడ్ కానిస్టేబుల్‌పై చర్యలు

కాకినాడ క్రైం, మార్చి 27 (ఆంధ్రజ్యోతి): కాకినాడ జిల్లా పిఠాపురం రూరల్ ఎస్ఐ గుణశేఖర్ ఈనెల 24న లంచం తీసుకుంటూ ఏసీబీకి పట్టుబడ్డ విషయం తెలిసిందే. లోతైన విచారణ చేపట్టిన ఏసీబీ అధికారులకు కాకినాడ ఎస్‌డీపీవో కార్యాలయంలో ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులను పర్యవేక్షించే హెడ్ కానిస్టేబుల్ సింహాద్రినాయుడు పాత్ర ఉన్నట్లు గుర్తించారు. విచారణలో భాగంగా ఎస్ఐతో పాటు అతని డ్రైవర్ సెల్‌ఫోన్‌లను పరిశీలించగా గూగుల్‌పే, ఫోన్‌పే ద్వారా సింహాద్రినాయుడుకు తరుచూ డబ్బులు పంపినట్లు నిర్ధారణ అయింది. ఈ విషయాన్ని ఏసీబీ అధికారులు కాకినాడ జిల్లా ఎస్పీకి నివేదించారు. పలు కేసుల్లో నిరాధార ఆరోపణల నేపథ్యంలో బయటపడే వ్యక్తుల పేర్లు తొలిసారి స్థానిక పోలీస్‌స్టేషన్ల అధికారుల కంటే ముందుగానే సింహాద్రినాయుడుకు తెలుస్తాయి. ఆ సమయంలో అతడు పోలీస్‌స్టేషన్లకు ఫోన్‌చేసి మీ స్టేషన్ పరిధిలో నమోదైన ఫలానా అట్రాసిటీ కేసులోని వ్యక్తులు ఆ కేసులో దోషులుగా నిరూపించలేదు కాబట్టి వాళ్ళ మీద ఎటువంటి కేసు ఉండదు అని సంబంధిత పోలీస్ అధికారులకు చెప్పి ఈ కేసు నుంచి మేము మిమ్మల్ని బయటపడేస్తాం అని చెప్పి వాళ్ళని డబ్బులు అడగండి అని చెప్పి ప్రోత్సహించేవాడు. ఇలాగే గత కొన్నాళ్లుగా అన్ని స్టేషన్ల తోను రాయబారాలు నడిపాడు. సదరు పోలీస్ అధికారులు డబ్బులు వసూలు చేసి కొంత వారు తీసుకుని కొంత సింహాద్రినాయుడుకు పంపేవారు. ఈ క్రమంలోనే పిఠాపురం రూరల్ ఎస్ఐకి కూడా ఇదే సలహా ఇచ్చి ఆయన్ను ఇరికించడంతోపాటు నాయుడు ఇరుక్కున్నాడు. ఈ ఆరోపణలు రుజువు కావడంతో సింహాద్రినాయుడుని ఎస్పీ వీఆర్‌కు పంపుతూ నిర్ణయం తీసుకున్నారు. కొద్ది రోజుల్లో అతనిపై వేటు వేయనున్నట్టు సమాచారం.

రాష్ట్రంలో సారా నిర్మూలనకు కృషి చేయాలి

● రాష్ట్ర ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్‌రాహుల్‌దేవ్ శర్మ



సమావేశంలో మాట్లాడుతున్న కాకినాడ ఎక్సైజ్ అసిస్టెంట్ కమిషనర్ రేణుక

ప్రత్తిపాడు, మార్చి 27 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో నాటుసారా నిర్మూలనకు అన్నివిధాలా చర్యలు చేపట్టాలని రాష్ట్ర ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ రాహుల్‌దేవ్ శర్మ కోరారు. కాకినాడ జిల్లా ప్రత్తిపాడు ఎక్సైజ్‌స్టేషన్‌లో గురువారం జిల్లా ఎక్సైజ్ నేరాల సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పాల్గొన్నా ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ రాహుల్‌దేవ్‌శర్మ మాట్లాడుతూ ప్రతిగ్రామం నాటుసారా లేని గ్రామంగా తీర్చిదిద్దాలన్నారు. నవోదయం2.0 కార్యక్రమం ద్వారా నాటుసారావల్ల జరిగే దుష్పరిపరిణామాలు ప్రజలకు వివరించాలని సూచించారు. గంజాయి తదితర ఎక్సైజ్ నేరాలు అదుపునకు అన్నివిధాలా సిబ్బంది కృషి చేయాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా ఎక్సైజ్ అసిస్టెంట్ కమిషనర్ రేణుక మాట్లాడుతూ నవోదయం 2.0లో భాగంగా మారుమూల గ్రామాల్లో చేపడుతున్న కార్యక్రమాలను వివరించారు. ఎక్సైజ్ సూపరింటెండెంట్ కృష్ణకుమారి, అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ జయమౌనికలు జిల్లాలో ఎక్సైజ్ నేరాల అదుపునకు తీసుకుంటున్న చర్యలు ఎక్సైజ్ నేరాల పరిస్థితి వివరించారు. ప్రతి గ్రామంలో కమిటీలు ఏర్పాటుచేసి నాటుసారా తదితర ఎక్సైజ్ నేరాలపట్ల ఎప్పటికప్పుడు సమీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు స్థానిక ఎక్సైజ్ సీఐ పి. శివప్రసాద్‌తోపాటు జిల్లాలోని ఏఈ ఎస్‌లతో పాటు అన్ని సర్కిల్ స్టేషన్ల సీఐలు, ఎస్ఐలు పాల్గొన్నారు.

ఆదిత్య పూర్వ విద్యార్థి భారతదేశ పాదయాత్ర

● ఇప్పటి వరకు 27 రాష్ట్రాలు, 5 కేంద్ర పాలిత ప్రాంతాల్లో పూర్తి



పూర్వవిద్యార్థిని అభినందిస్తున్న ఆదిత్య యాజమాన్యం శేషారెడ్డి

గండేపల్లి, మార్చి 27(ఆంధ్రజ్యోతి): గండేపల్లి మండలం సూరంపాలెం ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాలలో 2019 నుంచి 2023 విద్యా సంవత్సరంలో పెట్రోలియం టెక్నాలజీ ఇంజనీరింగ్ విభాగంలో విద్యనభ్యసించిన విద్యార్థి చి.తిలోత్తమన్, ఎస్.సంపూర్ణ భారతదేశ యాత్ర తలపెట్టి ఇప్పటివరకు 27 రాష్ట్రాలు, ఐదు కేంద్ర పాలిత ప్రాంతాలు చుట్టివచ్చారు. గురువారం ఆదిత్య విశ్వవిద్యాలయాన్ని సందర్శించిన తిలోత్తమన్ ఆదిత్య ప్రో ఛాన్సలర్ డాక్టర్ నల్లమిల్లి సతీష్‌రెడ్డిని కలుసుకుని తాను భారతదేశ యాత్ర(కాలి నడకన, బైల్ లిఫ్ట్) చేస్తున్న సంగతి వివరించారు. డాక్టర్ సతీష్‌రెడ్డి తిలోత్తమన్‌ను అభినందించారు. యాత్ర విజయవంతం కావాలని అనుకున్న లక్ష్యం నెరవేరాలని శుభాకాంక్షలు తెలిపారు. ఆదిత్య యూనివర్శిటీ ఛాన్సలర్ డాక్టర్ నల్లమిల్లి శేషారెడ్డిని గౌరవపూర్వకంగా కలిసి ఆయన ఆశీస్సులు తీసుకున్నారు. ఈసందర్భంగా తిలోత్తమన్ మాట్లాడుతూ 2024నవంబరు 11న కుంభకోణం తమిళనాడులో తన యాత్ర ప్రారంభించానన్నారు. ఇది పూర్తిగా నగదు రహిత ఒక్క రూపాయి ఖర్చులేకుండా పాదయాత్ర లేదా ఎవరైనా రహదారి వెంట వాహనదారుల సహకారంతో లిఫ్ట్ అడిగి ప్రయాణించానన్నారు. ఆయా ప్రాంతాల్లో గుడి, వసతి సత్రం, అన్నదాన కేంద్రాల్లో ఆహారం స్వీకరించి ప్రయాణం కొనసాగిస్తున్నట్లు వివరించారు. యువత మత్తుపదార్థాల వల్ల బంగారు భవిష్యత్ నాశనం చేసుకోవడం కుటుంబాలను ఛిద్రం చేసుకోవడం చూశానని, తన యాత్ర యువతపై ఎక్కువ ప్రభావం చూపుతుందనే ఉద్దేశ్యంతో యాత్ర ప్రారంభించానన్నారు. వివిధ రాష్ట్రాల సంస్కృతి, సాంప్రదాయలను, భాషలను, వ్యక్తుల అభిరుచులు తెలుసుకున్నానన్నారు. ఏప్రిల్ నెలాఖరుకి యాత్ర కుంభకోణంలో పూర్తి చేస్తానని తెలిపారు.

అమలాపురం

•అమలాపురం • ముమ్మిడివరం • పి.గన్నవరం • రాజోలు





గడియార స్తంభం సెంటర్ నుంచి ర్యాలీగా బయలుదేరిన క్రైస్తవ సంఘాల ప్రతినిధులు. పక్క చిత్రంలో డీఆర్వో రాజకుమారికి వినతిపత్రం అందిస్తున్న దృశ్యం

పాస్టర్ ప్రవీణ్ మృతిపై సీబీఐ విచారణ జరిపించాలి

క్రైస్తవ సంఘాల ఆధ్వర్యంలో ర్యాలీ.. కలెక్టరేట్ ఎదుట ధర్నా

అమలాపురం టౌన్, మార్చి 27 (ఆంధ్రజ్యోతి): మత సామరస్యాన్ని కాపాడండి.. క్రైస్తవులకు రక్షణ కల్పించండి అంటూ యునైటెడ్ పాస్టర్స్ ఫెలోషిప్ మొగలి స్వర్ణన్‌రాజు ఆధ్వర్యంలో జిల్లాలోని క్రైస్తవ సంఘాల ప్రతినిధులు గురువారం ర్యాలీ జరిపారు. జిల్లా నుంచి పాస్టర్లు, క్రైస్తవ విశ్వాసులు గడియార స్తంభం సెంటర్‌కు చేరుకుని అక్కడి నుంచి ర్యాలీగా నల్లవంతెన మీదుగా కలెక్టరేట్‌కు చేరుకున్నారు. వందలాది మంది ముక్తేశ్వరం రోడ్డులో కలెక్టరేట్ ఎదుట రాస్తారోకోకు దిగడంతో వాహనాల రాకపోకలు స్తంభించిపోయాయి. అమలాపురం సీఐ పి.వీరబాబు ఆధ్వర్యంలో ట్రాఫిక్‌ను మళ్లించేందుకు శ్రమించారు. అదే సమయంలో 108 వాహనం రావడంతో దారి ఇచ్చి వారు మానవత్వాన్ని చాటుకున్నారు. ప్రవీణ్ మృతిపై సీబీఐ విచారణ జరిపించాలంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు కలెక్టరేట్ ఎదుట మాట్లాడుతూ పాస్టర్ ప్రవీణ్ మృతిపై అనుమానాలను నివృత్తి చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం జిల్లా రెవెన్యూ అధికారి బీఎల్ఎన్ రాజకుమారికి వినతిపత్రం అందజేశారు. నిరసన ర్యాలీలో క్రైస్తవ సంఘాల ప్రతినిధులు ఎర్నెస్ట్ తాతపూడి, ఎస్తేరు జ్యోతి తాతపూడి తదితరులు పాల్గొన్నారు. శాంతి ర్యాలీలో అమలాపురం ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు, టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి మెట్ల రమణబాబు, అముడా చైర్మన్ అల్లాడ సోంబాబు, సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు, జిల్లా కన్వీనర్ కారెం వెంకటేశ్వరరావు, బీఎస్పీ నియోజకవర్గ ఇన్‌చార్జి పొలమూరి మోహన్‌బాబు, పీడీఎస్‌యూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రేవు తిరుపతిరావు తదితరులు సంఘీభావం తెలిపారు.

సహజ న్యాయానికి కట్టుబడి రీసర్వే నిర్వహించాలి

రెండో విడతలో మండలానికి రెండు గ్రామాల ఎంపిక : జేసీ నిషాంతి



సమావేశంలో మాట్లాడుతున్న జేసీ నిషాంతి

అమలాపురం, మార్చి 27 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన రీసర్వేను సహజ న్యాయానికి, చట్టపరమైన సూత్రాలకు కట్టుబడి నిర్వహించాలని జాయింట్ కలెక్టర్ టి.నిషాంతి తెలిపారు. కలెక్టరేట్‌లో గురువారం మూడు రెవెన్యూ డివిజన్లకు చెందిన తహశీల్దార్లు, ఉప తహశీల్దార్లు, సర్వేయర్లు, గ్రామ రెవెన్యూ అధికారులతో రీసర్వేపై శిక్షణ, అవగాహన కార్యక్రమం నిర్వహించారు. తొలివిడత పైలెట్ ప్రాజెక్టు దాదాపు పూర్తి కావస్తున్నదని జేసీ తెలిపారు. రెండో దశలో ప్రతీ మండలంలో రెండు గ్రామాలను ఎంపికచేసి రీసర్వే నిర్వహించాలని సూచించారు. పైలెట్ ప్రాజెక్టు కింద రీసర్వే చేసిన గ్రామాల్లో క్షేత్రస్థాయిలో ఉత్పన్నమైన సమస్యలను గుర్తించి రెండో విడతలో అటువంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. రీసర్వే లక్ష్యాన్ని భూ యజమానులకు వివరణంగా తెలియచేయాలన్నారు. అనంతరం ఆర్డీవోలు పి.శ్రీకర్, డి.అఖిల, కె.మాధవి పలు అంశాలపై మాట్లాడారు. రెవెన్యూ జిల్లా అధికారి బీఎల్ఎన్ రాజకుమారి మాట్లాడుతూ పాస్‌బుక్ రూపం మార్చాలని ప్రభుత్వం నిర్ణయించినట్టు తెలిపారు.

హీరోల పుట్టినరోజుకు రక్తదాన శిబిరాలు అభినందనీయం

అంతర్వేది, మార్చి 27 (ఆంధ్రజ్యోతి): హీరోల పుట్టినరోజు సందర్భంగా రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేయడం అభినందనీయమని రాజోలు ఎమ్మెల్యే దేవ వరప్రసాద్ అన్నారు. గురువారం సఖినేటిపల్లి ముత్యాలమ్మ ఆలయంలో అమ్మవారి దర్శనం అనంతరం రామ్‌చరణ్‌తేజ్ పుట్టినరోజు సందర్భంగా సఖినేటిపల్లి, మలికిపురం మండలాల చిరుపవన్‌చరణ్ సేవా సమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని ఎమ్మెల్యే దేవ వరప్రసాద్ ప్రారంభించారు. 52 మంది రక్తదానం చేశారని, 200 మందికి మెడికల్ క్యాంపు నిర్వహించి ఉచిత గుండె సంబంధిత పరీక్షలు చేయించి మందులు పంపిణీ చేస్తామని, మెగా అభిమాని, నీటిసంఘ అధ్యక్షుడు నామన నాగభూషణం తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే దేవ వరప్రసాద్ చేతులమీదుగా కేక్ కట్‌చేసి అభిమానులకు పంచారు. జనసేన వాటర్ ట్యాంకు నాలుగో సంవత్సరంలో అడుగు పెట్టినందుకు వ్యవస్థాపకుడు నామన నాగభూషణానికి ఎమ్మెల్యే అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో పినిశెట్టి బుజ్జి, దిరిశాల బాలాజీ తదితరులు పాల్గొన్నారు.



రక్తదానం శిబిరాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే దేవ

ఘనంగా రామ్‌చరణ్ పుట్టినరోజు వేడుకలు

అంబాజీపేట, మార్చి 27(ఆంధ్రజ్యోతి): గ్లోబల్ స్టార్ రామ్‌చరణ్ పుట్టినరోజు వేడుకలను మండలంలో ఘనంగా జరిపారు. కొర్లపాటివారిపాలెం సామాజిక భవనంలో రామ్‌చరణ్ ఫ్యాన్స్ అసోసియేషన్ అధ్యక్షుడు బోనగిరి నాగభూషణం ఆధ్వర్యంలో మెడ్ యునైటెడ్ సౌజన్యంతో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా రామ్‌చరణ్ పుట్టినరోజు కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో ఫ్యాన్స్ ఉపాధ్యక్షుడు చాగంటి రాకేష్, కార్యదర్శి వర్రే దుర్గ, సుదాబత్తుల రమేష్, సర్పంచ్ నాగాబత్తుల శాంతకుమారి, ఎంపీపీ దొమ్మేటి వెంకటేశ్వరరావు, నాయకులు శిరిగినీడి వెంకటేశ్వరరావు, మైపాల తాతాజీ తదితరులు పాల్గొన్నారు.

ఆలయంలో ప్రత్యేక పూజలు

అమలాపురం టౌన్(ఆంధ్రజ్యోతి): గ్లోబల్ స్టార్ రామ్‌చరణ్ జన్మదిన వేడుకలను అమలాపురం పట్టణశాఖ అధ్యక్షుడు రేకపల్లి ప్రసాద్ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించారు. గడియార స్తంభం సెంటర్‌లోని శ్రీలక్ష్మీగణపతి ఆలయంలో రామ్‌చరణ్ పేరిట పూజలు చేశారు. శేఖర్ థియేటర్‌లో మెగా అభిమాన సంఘాల నాయకులు, అభిమానులు, ప్రేక్షకుల మధ్య కేక్ కట్ చేశారు. వివిధ ఆశ్రమాల్లో అన్నదానం జరిపారు. సీనియర్ నాయకులు ఎన్.చిట్టిబాబు, వై.శ్రీను తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛ సంకల్ప దిశగా గ్రామ పంచాయతీలు

అయినవిల్లి, మార్చి 27(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ ఆదేశాలతో స్వచ్ఛ సంకల్ప దిశగా గ్రామ పంచాయతీలు ప్రయాణిస్తున్నాయి. గత పాలనలో గ్రామ పంచాయతీలు నిర్వీర్యమయ్యాయి. ప్రస్తుత ప్రభుత్వం గ్రామ పంచాయతీలను చెత్త రహిత వ్యర్థాలు లేని గ్రామాలుగా తీర్చిదిద్దాలన్న సంకల్పంతో ముందుకు సాగుతోంది. గ్రామాల్లో తడి-పొడి చెత్తను సేకరించి అనంతరం సంపద తయారీ కేంద్రాలకు తరలిస్తున్నారు. ఇందులో భాగంగా అయినవిల్లిలో చెత్త నుంచి సంపద తయారీ కేంద్రం వినియోగంలోకి తెచ్చారు. అయినవిల్లి గ్రామంలో చెత్త సేకరణ చురుకుగా జరుగుతున్నదని సర్పంచ్ కాకర శ్రీనివాస్, కార్యదర్శి కొంకి రామచంద్రరావు తెలిపారు. ప్రజలంతా భాగస్వాములై గ్రామాభివృద్ధికి సహకరించాలని తెలిపారు.



చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాన్ని పరిశీలిస్తున్న దృశ్యం

కొలిక్కిరాని చర్చలు..గడువు కోరిన ఓఎన్జీసీ అధికారులు



ఓఎన్జీసీ అధికారుల చర్చల్లో పాల్గొన్న ఎమ్మెల్యే ఆనందరావు, ఆర్డీవో, డీఎస్పీలు

అల్లవరం, మార్చి 27 (ఆంధ్రజ్యోతి): ఓడలరేవు గ్రామ దత్తత, స్థానిక యువతకు ఉద్యోగ అవకాశాలు తదితర డిమాండ్లపై ఓడలరేవు గ్రామస్తుల ఆందోళన నేపథ్యంలో అమలాపురం ఆర్డీవో కార్యాలయంలో గురువారం రాత్రి జరిగిన చర్చలు కొలిక్కిరాక వాయిదా పడ్డాయి. అమలాపురం ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు, ఆర్డీవో మాధవి, డీఎస్పీ టీఎస్ఆర్కే ప్రసాద్, క్షత్రియ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ దెందుకూరి సత్తిబాబురాజు, సీఐ డి.ప్రశాంత్‌కుమార్, ఓఎన్జీసీ ఈడీ గుప్తా, అధికారులు హెచ్ఆర్ సునీల్‌కుమార్, రామకృష్ణ, ప్రోమోటెక్ ప్రతినిధి సందీప్, గ్రామస్తుల సమక్షంలో చర్చలు ఎటూ తేలక మరోసారి వాయిదా పడ్డాయి. తమ డిమాండ్లు నెరవేరే వరకు ఆందోళన కొనసాగిస్తామంటూ గ్రామస్తులు చెప్పారు. ఓడలరేవు గ్రామాభివృద్ధి, స్థానికులకు ఉద్యోగ అవకాశాల కల్పనకు వారం రోజులు గడువు ఇవ్వాలంటూ ఓఎన్జీసీ అధికారులు గుప్తా తదితరులు కోరడంతో చర్చలు వాయిదా పడ్డాయి. గ్రామస్తులు కొల్లు విష్ణుమూర్తి, నాతి లెనిన్‌బాబు తదితరులతో పాటు 30 మంది చర్చల్లో పాల్గొన్నారు. అల్లవరం ఎస్ఐ తిరుమలరావు తదితరులు పాల్గొన్నారు.

నీటిసంఘ సమావేశం

రాజోలు, మార్చి 27 (ఆంధ్రజ్యోతి): రాజోలు ఇరిగేషన్ సెక్షన్ కార్యాలయంలో టి.సుబ్బారావు అధ్యక్షతన మలికిపురం నీటిసంఘ సమావేశం గురువారం జరిగింది. ఈ సందర్భంగా కాల్వలో పూడికలు తొలగించాలని, మొండికోడు, శేషారాయుడు, వెలంకోండు కాల్వలు చివరి వరకు సాగునీరు అందడానికి చర్యలు తీసుకోవాలన్నారు.

కౌన్సిలర్లకు కనీస గౌరవం లభించడం లేదు

• టీపీవో నిర్లక్ష్య ధోరణిపై కౌన్సిలర్ల ఆగ్రహం • కమిషనర్ క్షమాపణ చెప్పడంతో సర్దుమణిగిన వివాదం



మాట్లాడుతున్న చైర్మన్ కమిడి ప్రవీణ్‌కుమార్

ముమ్మిడివరం, మార్చి 27(ఆంధ్రజ్యోతి): అధికారులు తమకు గౌరవం ఇవ్వడం లేదంటూ కౌన్సిల్ సభ్యురాలైన తనను ఏకవచనంతో సంబోధిస్తూ టీపీవో నోటీసులు జారీ చేశారని 3వ వార్డు కౌన్సిలర్, వైస్ చైర్‌పర్సన్ రెడ్డి హేమసుందరి గురువారం జరిగిన కౌన్సిల్ సమావేశంలో ఆవేదన వ్యక్తం చేశారు. ముమ్మిడివరం నగర పంచాయతీ సమావేశం మందిరంలో గురువారం చైర్మన్ కమిడి ప్రవీణ్‌కుమార్ అధ్యక్షతన కౌన్సిల్ సర్వసభ్య సమావేశం జరిగింది. కౌన్సిల్ సమావేశంలో ఎజెండాలోని అంశాలపై చర్చిస్తుండగా వైస్ చైర్‌పర్సన్ హేమసుందరి మాట్లాడుతూ తన ఇంటి ఎదురుగా రేకు షెడ్డు వేసుకుంటే టీడీపీ రాజేష్‌బాబు తమ సిబ్బందితో వచ్చి తనపట్ల ఏకవచనంతో మాట్లాడుతూ ఆయన లేరా.. ఎక్కడికి వెళ్లారు. ఎప్పుడు వస్తాడంటూ సంబోధిస్తూ నోటీసులు జారీచేస్తూ రేకుల షెడ్డు తొలగించేందుకు ప్రయత్నించారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. కౌన్సిల్ సభ్యురాలైన తనపట్లే అలా ప్రవర్తిస్తే ఇక సామాన్యుల పట్ల పరిస్థితి ఏమిటని ఆమె ప్రశ్నించారు. సంబంధిత అధికారి సంజాయిషీ ఇవ్వాలని ఆమె పట్టుబట్టారు. చైర్మన్ ప్రవీణ్‌కుమార్ స్పందించి టీపీవో రాజేష్‌బాబును వివరణ కోరగా ఆమె పట్ల ఏకవచనంతో మాట్లాడలేదని, నోటీసులు తీసుకోవాలని కోరామని చెప్పడంతో వైస్ చైర్‌పర్సన్ హేమసుందరి అభ్యంతరం వ్యక్తం చేశారు. మీరు, సిబ్బంది ప్రవర్తించిన తీరు సాక్షాలతో ప్రవేశ పెడతామన్నారు. 15వ వార్డు కౌన్సిలర్ బొంతు సత్యశ్రీనివాస్ మాట్లాడుతూ కౌన్సిల్ సభ్యురాలి ఇంటికి అంతమంది సిబ్బందిని తీసుకువెళ్లి నోటీసులు జారీ చేయడమేమిటని ప్రశ్నించారు. జరిగిన సంఘటనపై టీపీవో రాజేష్ బాబు, సిబ్బంది తరఫున తాను సారీ చెబుతున్నానని చెప్పారు. ఇకపై సభ్యుల పట్ల ఏకవచనంతో మాట్లాడితే చర్యలు తీసుకుంటామని హెచ్చరించడంతో వివాదం సర్దుమణిగింది. ఎజెండాలోని 51 అంశాల్లోని రెండు అంశాల మినహా మిగిలిన అన్ని అంశాలను సభ్యులు ఆమోదించారు. ఫ్లోర్‌లీడర్ ములపర్తి బాలకృష్ణ మాట్లాడుతూ డ్వాక్రా గ్రూపు సభ్యులకు రుణాల మంజూరులో ఆర్పీలు కొంతసొమ్ము వసూలు చేస్తున్నారని ఆరోపించారు. దీనిపై మెప్మా సీఎంఎం భాస్కరరావు మాట్లాడుతూ అక్రమ వసూళ్లేమీ చేయడం లేదని సమాధానమిచ్చేందుకు ప్రయత్నించగా ములపర్తి బాలకృష్ణ తన వద్ద సాక్షాధారాలు ఉన్నాయని సెల్‌ఫోన్‌లో బాధితురాలి సంభాషణను వివరించారు. అందుకు సంబంధించిన కొన్ని పత్రాలు చూపించారు. దీనిపై కమిషనర్ రవివర్మ స్పందించి ఆధారాలు అందిస్తే సంబంధిత సిబ్బందిపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. సమావేశంలో వైస్ చైర్మన్ వేటుకూరి బోసురాజు, కౌన్సిల్ సభ్యులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఆధార్ నమోదును సద్వినియోగం చేసుకోవాలి

అంబాజీపేట, మార్చి 27(ఆంధ్రజ్యోతి): సచివాలయాల్లో ఏర్పాటు చేస్తున్న ఆధార్ అప్ డేట్ కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ దొమ్మేటి వెంకటేశ్వరరావు అన్నారు. మాచవరం పరిధిలోని కొర్లపాటివారిపాలెం సచివాలయం-1 వద్ద ఆధార్ నమోదు కేంద్రాన్ని ఆయన పరిశీలించారు. ఐదేళ్లలోపు చిన్నారులకు ఆధార్ అప్‌డేట్ తప్పనిసరిగా చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో కొర్లపాటి గోపి, దొమ్మేటి సాయికృష్ణ తదితరులతో పాటు సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలి

ఎమ్మెల్యే దేవ వరప్రసాద్

రాజోలు, మార్చి 27 (ఆంధ్రజ్యోతి): అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేసినప్పుడే గ్రామాలు అభివృద్ధి చెందుతాయని రాజోలు ఎమ్మెల్యే దేవ వరప్రసాద్ అన్నారు. రాజోలు మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో రాజోలు ఎంపీపీ కేతా శ్రీను అధ్యక్షతన గురువారం జరిగిన మండల సర్వసభ్య సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. అనంతరం ప్రజాప్రతినిధులు అడిగిన పలు ప్రశ్నలకు ఆయా శాఖల అధికారులు సమాధానమిచ్చారు. కార్యక్రమంలో గోదావరి సెంట్రల్ డెల్టా చైర్మన్ గుబ్బల శ్రీనివాస్, జడ్పీటీసీ మట్టా శైలజ, వైస్ ఎంపీపీలు పొలమూరి శ్యామ్‌బాబు తదితరులతో పాటు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

వేసవిలో ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలి

మలికిపురం, మార్చి 27 (ఆంధ్రజ్యోతి): వేసవిలో గ్రామాల్లో ఎటువంటి ఇబ్బందులు లేకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని మలికిపురం ఎంపీపీ ఎంవీ సత్యవాణి అన్నారు. గురువారం ఎంవీ సత్యవాణి అధ్యక్షతన జరిగిన మండల ప్రజాపరిషత్ సర్వసభ్య సమావేశంలో ఆమె మాట్లాడారు. అనంతరం సర్పంచ్‌ల సమాఖ్య అధ్యక్షుడు యెనుముల నాగు, గూడపల్లి సర్పంచ్ సుందర తాతాజీ, మండల పరిషత్ ఉపాధ్యక్షురాలు కందికట్ల నిర్మల, గుడిమెళ్లంక ఎంపీటీసీ సభ్యురాలు నల్లి అంజలి, వ్యవసాయాధికారిణి సీహెచ్ రమ్య ప్రియాంక, ఎంపీడీవో వి.మల్లికార్జునరావు పలు అంశాలపై మాట్లాడారు. మాజీ ఎంపీపీ వీబీఎస్ గోపాలరావు మృతికి సమావేశం సంతాపం వ్యక్తం చేసింది. సమావేశంలో ఉపాధ్యక్షుడు జె.నిర్మల, ఎస్.శ్రీనివాసరావు తదితరులతో పాటు ఎంపీటీసీలు, మండలంలోని సర్పంచ్‌లు, ఆయా శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

దేశభక్తి, సేవాభావం స్కౌట్స్ అండ్ గైడ్స్‌తో సాధ్యం

కాట్రేనికోన, మార్చి 27(ఆంధ్రజ్యోతి): దేశభక్తి, సేవాభావం, క్రమశిక్షణ భారత్ స్కౌట్ అండ్ గైడ్ ద్వారా సాధ్యమవుతుందని కమీషనర్ ఆఫ్ స్కూల్స్ ప్రోగ్రాం డైరెక్టర్ ముమ్మా రామలింగం, డీఈవో సలీంబాషా అన్నారు. చెయ్యేరు శ్రీనివాసా ఇంజనీరింగు కళాశాలలో జరుగుతున్న పెట్రోల్ లీడర్స్ శిక్షణ కార్యక్రమాన్ని గురువారం పరిశీలించారు. శిక్షణ కేంద్రం కోర్సు డైరెక్టర్, సమగ్ర శిక్షా ఏఎంవో పి.రాంబాబు మాట్లాడుతూ జిల్లాలోని 26 పీఎంశ్రీ పాఠశాలల్లోని 208 మంది పెట్రోల్ లీడర్స్‌కు అయిదు రోజులు శిక్షణ ఇస్తున్నట్టు స్కౌట్ టీచర్స్, గైడ్ కెప్టెన్స్‌కు సర్టిఫికెట్లు అందించారు. శిక్షణను సమర్థవంతంగా నిర్వహించిన శిక్షకులు సుగుణారాజేంద్రన్, సుబ్బలక్ష్మి, దుర్గామాధవి, హరీష్, జానకీరామ్, దేశాయ్, గోపాలకృష్ణ, కృష్ణప్రసాద్, గంగరాజు తదితరులను సత్కరించారు.

ఆక్వా గెజిట్‌లో నమోదు కాని 3,507 ఎకరాలు

ఉప్పలగుప్తం, మార్చి 27(ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని చల్లపల్లి, గోపవరం, సరిపల్లి, ఎస్.యానాం, ఎన్.కొత్తపల్లి గ్రామాలకు సంబంధించి ప్రస్తుతం సాగులో ఉన్న 3,507 ఎకరాల చెరువులు ఆక్వా జోన్ గెజిట్‌లో నమోదు కాలేదని మత్స్యశాఖ అభివృద్ధి అధికారి బి.హేమానందకుమార్ తెలిపారు. గురువారం ఆయా గ్రామాల్లో ఆక్వా గ్రామసభలు నిర్వహించారు. కాగా ఈ గ్రామాల్లో వ్యవసాయానికి పనికిరాని 52 ఎకరాల విస్తీర్ణాన్ని గుర్తించి, ఆక్వా జోన్‌లో చేర్చేందుకు తీర్మానించారు. కార్యక్రమాల్లో సర్పంచ్‌లు ఇసుకపట్ల జయమణి, కుంచే బుల్లియ్య, గెడ్డం స్వరూప, జోగి రాజేశ్వరి, కుంచే చిట్టికుమారి, ఫిషరీష్ అసిస్టెంట్ కె.బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

రోడ్లు, తాగునీటికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యం

ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు



మంచినీటి ఓవర్‌హెడ్ ట్యాంకు శిలాఫలకం ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే ఆనందరావు

అల్లవరం మార్చి 27(ఆంధ్రజ్యోతి): ప్రజలకు తాగునీరు, రోడ్ల అభివృద్ధి ప్రభుత్వ లక్ష్యమని అమలాపురం ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు అన్నారు. తూర్పులంక, మొగళ్లమూరు శివారు శిరగట్లపల్లిలో నిర్మించిన ఓహెచ్ఎస్ఆర్ మంచినీటి ట్యాంకులను ప్రారంభించి శిలాఫలకాలను ఆవిష్కరించారు. గ్రామీణ ప్రాంతాలను ప్రగతి పథంలో నడిపించడమే ప్రభుత్వ ఆశయమన్నారు. మొగళ్లమూరు, తూర్పులంక గ్రామాల్లో రోడ్ల అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యేకు పలువురు విజ్ఞప్తి చేశారు. క్షత్రియ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ దెందుకూరి సత్తిబాబురాజు, ఎంపీపీ యిళ్ల శేషగిరిరావు, జడ్పీటీసీ కొనుకు గౌతమీ, శెట్టిబలిజ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ కడలి వెంకటేశ్వరరావు తదితరులతో పాటు, జనసేన నాయకులు కంకిపాటి వీరబాబు, సాధనాల శివసత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

పెద్దింట్లమ్మ హుండీ ఆదాయం రూ.7,05,284

అంతర్వేది, మార్చి 27 (ఆంధ్రజ్యోతి): సఖినేటిపల్లి మండలం కేశవదాసుపాలెం మెండుపాలెం చిన్నకొల్లేరులో వెలసి ఉన్న శ్రీపెద్దింటమ్మవారి జాతర మహోత్సవాల్లో భాగంగా గురువారం హుండీ ఆదాయాన్ని లెక్కించారు. వారం రోజులకు రూ.7,05,284, రెండు విదేశీ కరెన్సీ కువైట్ దినార్లు ఆదాయంగా వచ్చిందని అసిస్టెంట్ కమిషనర్ వి.సత్యనారాయణ తెలిపారు. కార్యక్రమంలో స్థానిక ఎంపీటీసీ ఉండపల్లి సాయిఅంజి, పోలీసు సిబ్బంది, దేవాదాయ, బ్యాంకు సిబ్బంది, భక్తులు, విశ్వహిందూ పరిషత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

జనసేనకే వైస్ ఎంపీపీ పీఠం



వైస్ ఎంపీపీగా ధృవీకరణ పత్రాన్ని అందుకుంటున్న కుందాలపల్లి ఎంపీటీసీ సాయిబాబు. పక్కన ఎమ్మెల్యే గిడ్డి

పి.గన్నవరం, మార్చి 27 (ఆంధ్రజ్యోతి): పి.గన్నవరం వైస్ ఎంపీపీ-2 పీఠాన్ని జనసేన దక్కించుకుంది. వైసీపీకి బలం లేనప్పటికి పోటీలోకి వచ్చి భంగపడింది. తొమ్మిది మంది ఎంపీటీసీల్లో ఒకరు కూటమి అభ్యర్థికి మద్దతు పలకడంతో వైసీపీ 8 మంది ఎంపీటీసీలకే పరిమితమయ్యారు. టీడీపీ, జనసేన పార్టీల మధ్య కుదిరిన జెంటిల్‌మేన్ ఒప్పందంలో భాగంగా ఖాళీ అయిన వైస్ ఎంపీపీ-2 పదవికి గురువారం ఎన్నిక జరిపారు. ఎన్నికల అధికారులుగా వ్యవహరించిన ఎస్టీవీ రాజేశ్వరరావు, ఎంపీడీవో కెవి ప్రసాద్‌లు ఎన్నిక జరిపారు. తొలుత వైసీపీకి చెందిన కె.ఏనుగుపల్లి ఎంపీటీసీ కొల్లి సూర్యారావును వైస్ ఎంపీపీ అభ్యర్థిగా అదే పార్టీకి చెందిన పోతవరం ఎంపీటీసీ రాజారావు, పి.గన్నవరం-1 ఎంపీటీసీ దాసరి మౌనిక బలపర్చారు. కుందాలపల్లి జనసేన ఎంపీటీసీని వైస్ ఎంపీపీ అభ్యర్థిగా రాజులపాలెం ఎంపీటీసీ నేలపూడి దామోదరం, మొండెపులంక ఎంపీటీసీ శాంతకుమారి బలపర్చారు. అనంతరం జరిగిన ఎన్నికలో వైసీపీ అభ్యర్థికి వైసీపీకి చెందిన ఎనిమిది మంది చేతులెత్తారు. జనసేన అభ్యర్థికి టీడీపీ 7, జనసేన 5, వైసీపీ 1, బీఎస్పీ 1 మొత్తం 14 మంది చేతులెత్తారు. దీంతో మెజార్టీ సాధించిన జనసేన ఎంపీటీసీ పప్పుల సాయిబాబును వైస్ ఎంపీపీగా ఎన్నికల అధికారులు ప్రకటించారు. ఎన్నికల అధికారుల సమక్షంలో ఆయన ప్రమాణ స్వీకారం చేశారు. అనంతరం ఎన్నికలో పాల్గొన్న ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ సాయిబాబును పూలమాలలు వేసి అభినందనలు తెలిపారు. ఎమ్మెల్యేతో పాటు నియోజకవర్గ టీడీపీ కో-ఆర్డినేషన్ కమిటీ కన్వీనర్ నామన రాంబాబు, టీడీపీ కార్యనిర్వాహక రాష్ట్ర కార్యదర్శి డొక్కా నాథ్‌బాబు తదితరులతో పాటు పలువురు కూటమి నేతలు సాయిబాబుకు అభినందనలు తెలిపారు.

జైకొట్టిన వైసీపీలో ఒకరు, బీఎస్పీలో ఒకరు

పి.గన్నవరంలో 20 గ్రామాలకు 22 మంది ఎంపీటీసీలు ఉన్నారు. వారిలో టీడీపీ 7, జనసేన 5, వైసీపీ 9, బీఎస్పీ 1 దక్కించుకున్నాయి. వైస్ ఎంపీపీ ఎన్నికకు వైసీపీకి తగినంత సంఖ్యా బలం లేకపోయినప్పటికి పోటీకి ముందుకు వచ్చింది. వైసీపీకి చెందిన గంటిపెదపూడి ఎంపీటీసీ పల్లి మోషే సార్వత్రిక ఎన్నికల్లో జనసేన తీర్థం పుచ్చుకోవడంతో కూటమికే మద్దతు పలికారు. బీఎస్పీకి చెందిన అయినపర్తి ఇందిరా ప్రియదర్శిని కూడా కూటమికే మద్దతు పలికారు. దీంతో కూటమికి చెందిన 12 మందితో మరో ఇద్దరు ఎంపీటీసీలు మద్దతు తెలపడంతో వారి సంఖ్య 14కి చేరింది. టీడీపీ, వైసీపీలు ఒకరోజు ముందుగా విప్‌జారీ చేశాయి. పార్టీ తరపున గెలిచి జనసేన అభ్యర్థికి మద్దతు తెలిపిన ఎంపీటీసీకి పార్టీ తరపున ఎలాంటి చర్యలు తీసుకుంటారో వేచిచూడాలి.

స్వల్ప ఉద్రిక్తత: ఎన్నిక అనంతరం మండల పరిషత్ కార్యాలయం ఎదుట కూటమి నేతలు బాణసంచా కాల్చారు. అదే సమయంలో పక్కనే ఉన్న వైసీపీకి చెందిన ఒక ఎంపీటీసీ భర్త బాణసంచా కాల్పులపై అనుచిత వ్యాఖ్యలు చేశారు. దీంతో కూటమి నేతలు ఆగ్రహం వ్యక్తం చేయడంతో కొంతసేపు స్వల్ప ఉద్రిక్తత ఏర్పడింది. పోలీసులు ఇరువర్గాలకు సర్దిచెప్పి అక్కడ నుంచి పంపించి వేశారు.

సర్పంచ్, ఉప సర్పంచ్‌ల ఎన్నికలు ప్రశాంతం

చింతలమోరి, లక్కవరం ఉపసర్పంచ్‌లు ఏకగ్రీవం

మలికిపురం, మార్చి 27 (ఆంధ్రజ్యోతి): లక్కవరం, చింతలమోరి ఉప సర్పంచ్ ఎన్నికల్లో లక్కవరానికి ఉలిశెట్టి లక్ష్మణరావు, చింతలమోరికి కొల్లి ప్రకాష్‌లు ఏకగ్రీవంగా ఎన్నికైనట్టు ఎంపీడీవో జి.మల్లికార్జునరావు తెలిపారు. ప్రశాంతంగా ఎన్నికలు జరిగాయన్నారు.

మాచవరం ఉపసర్పంచ్ ఎన్నిక ఏకగ్రీవం

అంబాజీపేట(ఆంధ్రజ్యోతి): మాచవరం పంచాయతీ ఉపసర్పంచ్‌గా 14వ వార్డు సభ్యుడు మట్టపర్తి సాంబశివరావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గతంలో ఉపసర్పంచ్‌గా సుంకర పేరయ్యనాయుడు 4ఏళ్ల కాలం జంటిల్‌మెన్ ఒప్పందంలో భాగంగా రాజీనామా చేశారు. దీంతో గురువారం మాచవరం పంచాయతీ కార్యాలయంలో ఎన్నికలు నిర్వహించగా సాంబశివరావును సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆయన్ను సర్పంచ్ నాగాబత్తుల శాంతకుమారి, కూటమి నాయకుడు శిరిగినీడి వెంకటేశ్వరరావు తదితరులు అభినందించారు.

యెంట్రుకోన ఉప సర్పంచ్‌గా అనంతలక్ష్మి ఎంపిక

అల్లవరం(ఆంధ్రజ్యోతి): యెంట్రుకోన గ్రామ పంచాయతీ ఉప సర్పంచ్‌గా యల్లమిల్లి అనంతలక్ష్మి (టీడీపీ) ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సర్పంచ్ అనంతలక్ష్మిని సర్పంచ్ తిక్కిరెడ్డి శ్రీనివాస్, నార్గన శ్రీనివాస్ తదితరులు అభినందించారు.

ఏకగ్రీవంగా ఉపసర్పంచ్ ఎన్నిక

రాజోలు(ఆంధ్రజ్యోతి): సోంపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద గురువారం జరిగిన ఉప సర్పంచ్ ఎన్నికలు ఎన్నికల అధీకృత అధికారిగా ఎస్.రాజమోహన్ వ్యవహరించారు. ఉపసర్పంచ్‌గా 2వ వార్డుకు చెందిన పొన్నమండ శ్రీనివాసరావు ఏకగ్రీవంగా ఎన్నికైనట్టు ఆయన తెలిపారు. శివకోడు పంచాయతీ కార్యాలయం వద్ద ఉప సర్పంచ్ ఎన్నికలు ఎన్నికల అధీకృత అధికారిగా టి.రామకృష్ణ వ్యవహరించారు. ఉపసర్పంచ్‌గా 13వ వార్డు సభ్యుడు కాండ్రేగుల శ్రీనివాసరావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారని ఆయన తెలిపారు. ఎన్నికైన ఉప సర్పంచ్‌లు పొన్నమండ, కాండ్రేగులను పలువురు సన్మానించారు.

ఉప సర్పంచ్‌గా హేమకుమారి

ముమ్మిడివరం(ఆంధ్రజ్యోతి): ముమ్మిడివరం మండలం సీహెచ్ గున్నేపల్లి గ్రామ పంచాయతీ ఉప సర్పంచ్‌గా పాము హేమకుమారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. పంచాయతీ ఎన్నికల్లో జెంటిల్మెన్ ఒప్పందం ప్రకారం గత ఉపసర్పంచ్‌గా పనిచేసిన 12వ వార్డు సభ్యుడు యాళ్ల ఉదయ్ ఏడాది క్రితం ఉపసర్పంచ్ పదవికి రాజీనామా చేశారు. దీంతో ఉపసర్పంచ్ స్థానానికి గురువారం సీహెచ్ గున్నేపల్లి గ్రామ పంచాయతీలో జరిగిన ఉప సర్పంచ్ ఎన్నికల్లో టీడీపీ పార్టీకి చెందిన 8వ వార్డు సభ్యురాలు పాము హేమకుమారిని వార్డు సభ్యులందరూ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కాట్రేనికోన మండల ఈవోపీఆర్డీ, ప్రిసైడింగ్ అధికారి బి.మమత, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారిణి, గ్రామ పంచాయతీ కార్యదర్శి కె.ఇందుమతికృష్ణవేణి సమక్షంలో జరిగిన ఎన్నికలో పాము హేమకుమారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఎన్నికల అధికారిణి నుంచి ఎన్నికైన పత్రాన్ని ఆమె అందుకున్నారు. కార్యక్రమంలో సర్పంచ్ గొలకోటి దొరబాబు, మాజీ ఉపసర్పంచ్ యాళ్ల ఉదయ్, నల్లా బాబాయ్, సఖిలే వెంకటేశ్వరరావు, గొలకోటి తాతాజీ, గొలకోటి చిట్టిబాబు, సబ్బతి రాంబాబు, దార్ల భైరవస్వామి, సబ్బతి ప్రకాష్, పంచాయతీ వార్డు సభ్యులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

కాట్రేనికోన ఎంపీపీగా కోలాటి సత్యవతి

కాట్రేనికోన(ఆంధ్రజ్యోతి): కాట్రేనికోన ఎంపీపీగా వైసీపీకి చెందిన కోలాటి సత్యవతి ఏకగ్రీవంగా ఎన్నికైనట్టు ఎన్నికల అధికారి కె.వెంకట్రావు తెలిపారు. గురువారం జరిగిన ఎన్నికలో వైసీపీకి చెందిన కాట్రేనికోన-3 ఎంపీటీసీ సానబోయిన నాగేశ్వరరావు, పల్లం కుర్రు-1 ఎంపీటీసీ మట్టపర్తి గంగాభవాని ఎన్నికకు గైర్హాజరయ్యారు. టీడీపీకి చెందిన ముగ్గురు సభ్యులు ఎన్నికకు రాలేదు. దీంతో మొత్తం 19 సభ్యులకు 14 మంది వైసీపీ సభ్యులు ఎన్నికలో పాల్గొన్నారు. వీరిలో 13 మంది కోలాటి సత్యవతికి అనుకూలంగా ఓటేయడంతో ఆమె ఏకగ్రీవంగా ఎన్నికయ్యింది. మోతా రామలక్ష్మి, కోలాటి సత్యవతిని ఎంపీపీగా ప్రతిపాదించగా రేవు సత్యవతి బలపరిచింది. ఎంపీపీ సత్యవతిని మాజీ ఎమ్మెల్యే పొన్నాడ అభినందించారు. కార్యక్రమంలో ఎంపీడీవో కేవీ చలం, జడ్పీటీసీ నేల కిశోర్ కుమార్, వైస్ ఎంపీపీ ఏడిద అరుణ తదితరులు పాల్గొన్నారు.

నవోదయకు 73 మంది విద్యార్థుల ఎంపిక

యానాం, మార్చి 27(ఆంధ్రజ్యోతి): యానాం జవహర్ నవోదయ విద్యాలయం 2025-26 సంవత్సరంకుగాను 6వ తరగతిలో ప్రవేశానికి సంబంధించి నిర్వహించిన ప్రవేశ పరీక్షలో 73 మంది విద్యార్థులు ఎంపికయ్యారని విద్యాలయ ప్రిన్సిపాల్ సి.రాజశేఖర్ ప్రకటనలో తెలిపారు.

ఏకగ్రీవంగా ఎన్నికైన సుభాకర్, ఆంజనేయులు

అంతర్వేది, మార్చి 27 (ఆంధ్రజ్యోతి): సఖినేటిపల్లి మండలంలో ఉపాధ్యక్ష ఎన్నికలు గురువారం ఎంపీడీవో కార్యాలయంలో జరిగాయి. ఈ ఎన్నికల్లో గొంది ఎంపీటీసీ కొల్లాబత్తుల సుభాకర్ (నాని) ఉపాధ్యక్షుడు-1గా, వీవీమెరక ఎంపీటీ గుబ్బల ఆంజనేయులు ఉపాధ్యక్షుడు-2గా ఏకగ్రీవంగా ఎన్నికైనట్టు ఎంపీడీవో కె.సూర్యనారాయణ తెలిపారు. మోరిపోడు ఉపసర్పంచ్‌గా కడలి శ్రీను ఏకగ్రీవంగా ఎన్నికైనట్టు సర్పంచ్ ముప్పర్తి అలివేలు గంగాత్రివేణి తెలిపారు.

కార్పెంటర్ల సమస్యలపై రాజీలేని పోరాటం

అమలాపురం టౌన్, మార్చి 27 (ఆంధ్రజ్యోతి): కార్పెంటర్ల సమస్యలపై రాజీలేని పోరాటం చేసి సంఘ అభివృద్ధికి కృషి చేస్తానని జిల్లాశాఖ అధ్యక్షుడు దేవాదుల సూర్యనారాయణమూర్తి పేర్కొన్నారు. అమలాపురంలో గురువారం కార్పెంటర్స్ డే వేడుకలను దుర్గామల్లేశ్వరస్వామి కార్పెంటర్ చేతివృత్తుల సంక్షేమ సేవా సంఘం జిల్లాశాఖ కార్యాలయంలో నిర్వహించారు. తొలుత కార్పెంటర్స్ పతాకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో గున్నేపల్లి భీమశంకరం, పి.బేబీరావు, కొనుకు వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

పాస్టర్ మృతిపై విచారణ జరపాలి

అల్లవరం మార్చి 27 (ఆంధ్రజ్యోతి): పాస్టర్ ప్రవీణ్ మృతిపై విచారణ జరిపి వారి కుటుంబానికి న్యాయం చేయాలని ఎమ్మెల్సీ బొమ్మి ఇజ్రాయిల్ డిమాండ్ చేశారు.

ప్రవీణ్ మృతికి సంతాపం

అమలాపురం టౌన్, మార్చి 27 (ఆంధ్రజ్యోతి): పాస్టర్ పగడాల ప్రవీణ్‌కుమార్ మృతి పట్ల టౌన్ క్రిస్టియన్ యూత్ అసోసియేషన్ సంతాపం తెలిపింది. యూత్ అసోసియేషన్ అధ్యక్షుడు నక్కా రాజ్‌కిశోర్, కార్యదర్శి గొల్ల ప్రసన్నకుమార్, కోశాధికారి అనిల్‌కుమార్, పృథ్వీ, తదితరులు పాల్గొన్నారు.

రూ. పదిలక్షలతో సీసీ రోడ్ల నిర్మాణానికి భూమిపూజ



తామరపల్లిలో భూమిపూజ చేస్తున్న ఎంపీపీ నాగమణి

కె.గంగవరం,మార్చి27(ఆంధ్రజ్యోతి):తామరపల్లిలో రూ. పది లక్షలతో నిర్మించనున్న సీసీ రోడ్లకు గురువారం భూమిపూజ చేశారు. రాజ్యసభ ఎంపీ పిల్లి సుభాష్‌చంద్రబోస్ ఎంపీ నిధులను కేటాయించారు. వైసీపీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి పిల్లి సూర్యప్రకాష్, ఎంపీపీ పంపన నాగమణి హాజరై ప్రారంభించారు. సర్పంచ్ తోకల మంగ, మాజీ ఎంపీపీ పెట్టా శ్రీనివాసరావు, మాజీ మార్కెట్ కమిటీ ఛైర్మన్ పంపన గోవిందరాజు, వైసీపీ నాయకులు పంపన సుబ్బారావు, మేడిశెట్టి గోవిందరాజు, చిట్టూరి చిన్ని, జంగం సత్తిబాబు, కూళ్ల సర్పంచ్ చిల్లి నాగేశ్వరరావు, సంఘాల పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

అమ్మ టీమ్ సభ్యులు ఆదర్శనీయులు : ఎంపీటీసీ



హాట్‌బాక్స్‌లు అందజేస్తున్న ఎంపీటీసీ కుటుంబ సభ్యులు

కె.గంగవరం, మార్చి 27 (ఆంధ్రజ్యోతి): శుభకార్యాలు, ఇతర ఫంక్షన్లల్లో మిగిలిపోయిన ఆహారాన్ని అందించేందుకు కృషి చేస్తున్న అమ్మ టీమ్ సభ్యులు ఆదర్శనీయులని గంగవరం ఎంపీటీసీ సభ్యురాలు పెద్దిరెడ్డి నాగతులసి, ఏసుదంపతులు అన్నారు. గురువారం వారు అమ్మటీం సభ్యులకు రూ. 25 వేలు విలువ చేసే హాట్‌బాక్స్‌లను అందజేశారు. అలాగే పెద్దిరెడ్డి ఏసు కుమారుడు పెద్దిరెడ్డి చరణ్ ఆది నరేష్ జన్మదినం సందర్భంగా గ్రామంలోని భవిత కేంద్రంలోని విద్యార్థులకు విందు భోజనం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో భవిత కేంద్ర నిర్వాహకులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రశాంతంగా రాయవరం, వెదురుపాక ఉపసర్పంచ్ ఎన్నిక



ఉప సర్పంచ్‌గా ఎన్నికైన రత్నకుమారిని అభినందిస్తున్న సర్పంచ్, తదితరులు

రాయవరం, మార్చి 27 (ఆంధ్రజ్యోతి): ఖాళీగా ఉన్న రాయవరం, వెదురుపాక ఉప సర్పంచ్ పదవులకు రాష్ట్ర ఎన్నికల కమిషన్ నోటిఫికేషన్ విడుదల చేయడంతో గురువారం ఆయా పంచాయతీల్లో ఎన్నికను నిర్వహించారు. ఎన్నికల సహాయ అధికారి , రాయవరం ఎంపీడీవో ఎన్. కీర్తి స్పందన సజావుగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశారు. ఉదయం 11 గంటలకు ఎన్నిక నిర్వహించగా, రాయవరంలో ఎన్నికల అధికారిగా అనిల్‌కుమార్, రాయవరంలో పి.శ్రీనివాస్ వ్యవహరించారు. రాయవరం ఉప సర్పంచ్‌గా కొల్లి వెంకట రమణమ్మ, వెదురుపాక ఉప సర్పంచ్‌గా కంచి రత్నకుమారిని ఆయా పంచాయతీల సభ్యులు ఎన్నుకున్నారు. రామచంద్రపురం డీఎస్పీ రఘువీర్, రాయవరం ఎస్ఐ డి.సురేష్ బాబు ఎన్నిక జరుగుతున్న తీరును పర్యవేక్షించారు. ఉప సర్పంచ్‌గా ఎన్నికైన కంచి రత్నకుమారిని వెదురుపాక సర్పంచ్ మల్లిడి పెద్దబ్బాయి, రాయవరం ఉప సర్పంచ్ కొల్లి వెంకటరమణమ్మను సర్పంచ్ చంద్రమళ్ల రామకృష్ణ , తదితరులు అభినందించారు.

నాటుసారా విక్రయిస్తే కఠిన చర్యలు : డీపీఈవో



చినకోరుమిల్లిలో సారా నిర్మూలనపై మాట్లాడుతున్న డీపీఈవో

కపిలేశ్వరపురం, మార్చి 27 (ఆంధ్రజ్యోతి) : గ్రామాల్లో ఎక్కడైనా నాటుసారా తయారు చేసినా, విక్రయించినా అట్టి వారిపై కఠిన చర్యలు తప్పవని డా. బీఆర్ అంబేద్కర్ కోనసీమ డీపీఈవో ఎస్‌కేడీవీ ప్రసాద్ హెచ్చరించారు. గురువారం చినకోరుమిల్లిలో ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో నవోదయం 2.0 కార్యక్రమంలో భాగంగా సారా నిర్మూలన, నియంత్రణపై అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమంలో గ్రామసర్పంచ్ ఆచంట సత్యనారాయణ, తహశీల్దార్ చిన్నారావు, అంగర ఎస్ఐ రవికుమార్, గ్రామ కార్యదర్శి కామేశ్వరరావు, ఎక్సైజ్ సచివాలయ సిబ్బంది, గ్రామస్థులు పాల్గొన్నారు.

నేడు సర్వసభ్య సమావేశం

కపిలేశ్వరపురం, మార్చి27(ఆంధ్రజ్యోతి) : స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో శుక్రవారం ఉదయం 10.30 గంటలకు మండల పరిషత్ బడ్జెట్ సమావేశం నిర్వహిస్తున్నట్టు ఎంపీడీవో కె.రత్నకుమారి తెలిపారు. ఎంపీపీ మేడిశెట్టి సత్యవేణి అధ్యక్షతన జరుగుతుంది. ఎంపీటీసీలు, సర్పంచ్‌లు హాజరుకావాలన్నారు.

వాడీవేడిగా మున్సిపల్ కౌన్సిల్ సమావేశం



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వేగుళ్ల, ఎమ్మెల్సీ తోట

మండపేట, మార్చి 27 (ఆంధ్రజ్యోతి): మండపేట మున్సిపల్ కౌన్సిల్ సమావేశం గురువారం వాడీవేడిగా జరిగింది.. స్థానిక గొల్లపుంతకాలనీలో నిర్మించిన టిడ్కోగృహాలను లబ్ధిదారులకు అప్పగించటంలో అధికారులు అలసత్వం వహిస్తున్నారని ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావు మున్సిపల్, టిడ్కో అధికారులపై ఆగ్రహం వ్యక్తంచేశారు. ఈ గృహాలు త్వరితగతిన ఇచ్చేందుకు వీలుగా మున్సిపల్ అధికారులు వచ్చేనెల ఒకటి నుంచి వారి కార్యాలయాన్ని గొల్లపుంతలో నిర్వహించాలని, లేకుంటే తానే తన క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసి లబ్ధిదారులకు ఇళ్లు ఇచ్చేవరకు అక్కడే ఉంటానని ఆయన అధికారులను హెచ్చరించారు. ఛైర్‌పర్సన్ పతివాడ నూకదుర్గారాణి అధ్యక్షతన ఈ సమావేశం జరిగింది. దీనికి ఎక్స్‌అఫిషియో సభ్యుడు, ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావు, ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు హాజరయ్యారు. ఇందులో తోట మాట్లాడుతూ టిడ్కోగృహాల రుణాలను రద్దుచేసి లబ్ధిదారులకు ఇళ్లను పంపిణీ చేయాలని కోరారు. అలాగే మున్సిపల్ కార్యాలయానికి కూతవేటు దూరంలో వున్న మద్యం దుకాణం, సప్తగిరి థియేటర్ వద్ద సత్యశ్రీ రోడ్డులో ఏర్పాటు చేసిన మద్యం దుకాణాలను తొలగించి వేరేచోటుకు తరలించేలా ఎక్సైజ్ కమిషనర్, కలెక్టర్‌కు లేఖ రాయాలని తోట కోరారు. అలాగే చెత్తను తరలించే ట్రాక్టర్‌కు సంబంధించి అద్దె ఆరునెలలకు గాను రూ. 9 లక్షలు ఇవ్వటం, ఏడాదికి రూ.18 లక్షలు మేర చెల్లించటంపై ఆశ్చర్యం వ్యక్తం చేశారు. అసలు ట్రాక్టర్‌కు ఇచ్చే లీజు ఎంత, దాని సంగతి ఏంటంటూ కమిషనర్ రంగారావును ప్రశ్నించారు. ఇదే అంశాన్ని తోట ప్రస్తావించటంతో దీనిపై కొద్దిసేపు చర్చ జరిగింది. చివరకు అధికారులెవరూ సమాధానం చెప్పక పోవటంతో కమిషనర్‌పై వేగుళ్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. దీనిపై కమిషనర్ మాట్లాడుతూ పట్టణంలో శానిటేషన్ మెరుగు కోసం చేపట్టిన పనులు గురించి వివరించినా నేతలు శాంతించలేదు. మొత్తమ్మీద అంత మొత్తం ట్రాక్టర్ అద్దెకు ఇవ్వటంపై అభ్యంతరం వ్యక్తం చేశారు. ఇక పట్టణలో కలువపువ్వు సెంటరులో వున్న కమ్మసంఘం భవనం వద్ద బస్సులు ఎక్కే ప్రయాణికులకు నీడలేక రోడ్డుపక్కనే ఎండకు ఎండుతూ వానకు తడుస్తూ ఇబ్బందులు పడుతున్నారని, వారికోసం ఇద్దరు దాతలు ముత్తారెడ్డి వెంకట్రావు, కొమ్మురాంబాబు ముందుకు వచ్చారు. అలాగే మండపేట ఏడిదరోడ్డులో వున్న అన్న క్యాంటీన్ వద్ద వానాకాలంలో భోజనానికి వచ్చేవారికి ఇబ్బంది తలెత్తకుండా వేగుళ్ల అజయ్‌బాబు, తన తండ్రి కీశే వేగుళ్ల రాంబాబు పేరిట షెడ్డులను నిర్మించుతామని ముందుకు రావటంతో ఆ అంశాన్ని ఆమోదించారు. పట్టణంలో ట్రాఫిక్ నియంత్రణ కోసం చర్యలు తీసుకోవాలని కౌన్సిలర్ యారమాటి గంగరాజు కోరారు. సమావేశంలో వైస్ ఛైర్మన్లు, వేగుళ్ల నారయ్యబాబు, పిల్లి గణేశ్వరరావు, వార్డు కౌన్సిలర్లు, మున్సిపల్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

'పనికావాలంటే చేయి తడపాల్సిందే'పై చర్చ

మున్సిపల్ కార్యాలయంలో పనిచేసే మున్సిపల్ ఉద్యోగుల అవినీతిపై పని కావాలంటే చేయి తడపాల్సిందే అనే శీర్షికతో గురువారం 'ఆంధ్రజ్యోతి' దినపత్రికలో ప్రచురితమైన వార్తపై ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు మున్సిపల్ సమావేశంలో ప్రస్తావించారు. కార్యాలయంలో అధికారులు సిబ్బంది అవినీతిపై పాలకవర్గం పట్టించుకోవటం లేదని ఆయన అన్నారు. ఇక్కడ జరుగుతున్న అవినీతి గురించి బయట ప్రజలు కూడా చెప్పుకుంటున్నారన్నారు. వివిధ పనులపై మున్సిపాల్టీకి వచ్చేవారి వద్ద నుంచి ముడుపులు తీసుకుని పనులు చేయటం ఎంతవరకు సమంజసమని ఆయన ప్రశ్నించారు. ఇక నుంచి అలా జరగకుండా చూడాల్సిందిగా ఆయన కమిషనర్‌ను కోరారు.అవినీతి కారణంగా మున్సిపాల్టీ పరువుపోతుందని వైసీపీ కౌన్సిలర్‌పిల్లి శ్రీనివాసరావు ఆరోపించారు.

నెలాఖరుకి ఈకేవైసీ పూర్తిచేయాలి

కె.గంగవరం, మార్చి27 (ఆంధ్రజ్యోతి): మండలంలో రేషన్ కార్డుల ఈకేవైసీను ఈ నెలాఖరు నాటికి పూర్తిచేయాలని తహశీల్దార్ మృత్యుంజయరావు అన్నారు. మొత్తం 56,872 మందికి ఈకేవైసీ చేయాల్సి ఉండగా, ఇప్పటి వరకు 52,118 మందికి మాత్రమే చేశా మని, ఇంకా 4,764 మందికి చేయాల్సి ఉందని చెప్పారు.

పంటకాల్వలోకి నీరు మళ్లింపు



మండపేటలో పంటకాల్వలోకి మళ్లించిన దృశ్యం

మండపేట, మార్చి 27 (ఆంధ్రజ్యోతి) ధాళ్వా సాగునీటి ఎద్దడి నివారణ కోసం మురుగు కాల్వల్లో నుంచి వృథాగా నీరుపోకుండా రాష్ట్రంలో ప్రభుత్వం చర్యలు చేపట్టింది. అందులో భాగంగా మండపేట పట్టణంలో తాపేశ్వరం లాకులు వద్ద వున్న కాలేరు మురుగుకాల్వకు ఇరిగేషన్‌శాఖ ఆధ్వర్యంలో రైతులు అడ్డుకట్ట వేసి నీటివృథాను అరికట్టి తాపేశ్వరం లాకుల నుంచి రామచంద్రపురం వెళ్లే పంటకాల్వలోకి నీరు మళ్లించారు. సాగునీరు వృథాను అరికట్టి నీటిఎద్దడి నివారణ కోసం ప్రభుత్వం తీసుకున్న చర్యలు రైతులకు ఊరటనిస్తున్నాయి.

'పథకాలను వినియోగించుకోవాలి'

మండపేట, మార్చి 27 (ఆంధ్రజ్యోతి) ప్రభుత్వం అందించే పథకాలను సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా బలపడాలని మండపేట ఎమ్మెల్యే, రాష్ట్ర అంచనాల కమిటీ ఛైర్మన్ వేగుళ్ల జోగేశ్వరరావు పిలుపునిచ్చారు. ప్రధానమంత్రి అనుసుచిత్ జాతీయ అభ్యుదయ యోజన పథకం (సెర్ప్) ద్వారా ముగ్గురు ఎస్సీ లబ్ధిదారులకు మంజూరైన రూ. మూడులక్షలను గురువారం స్థానిక పార్టీ కార్యాలయంలో అందజేశారు. లబ్ధిదారులు పంతగడి కుమారి, పెండె స్వరూప, యాళ్ల లక్ష్మి, స్థానిక నాయకులు పుత్సల శ్రీనివాస్, అల్లూరి రామకృష్ణచౌదరి, కపిలేశ్వరపురం సర్పంచ్ సాకా శ్రీనివాస్, జుత్తుగ శ్రీనివాస్ , డ్వాక్రా సీసీ కృష్ణవేణి పాల్గొన్నారు.

'బ్లాకుల' మంజూరుపై హర్షం

మండపేట, మార్చి 27 (ఆంధ్రజ్యోతి): ఏపీకి కేంద్రప్రభుత్వం అధునాతనంగా అత్యావసర వైద్యసేవలు అందించేందుకు ప్రధాన మంత్రి ఆయుష్మాన్ భారత్ హెల్త్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ మిషన్ పథకంలో ఐదు క్రిటికల్ కేర్ బ్లాకులు మంజురు చేయటంపై అంబేడ్కర్ కోనసీమ జిల్లా బీజేపీ ఉపాధ్యక్షుడు కోన సత్యనారాయణ హర్షం వ్యక్తం చేశారు.

ఆక్వా రీసర్వేపై గ్రామసభలు

రాయవరం, మార్చి 27(ఆంధ్రజ్యోతి): నదురుబాద, సోమేశ్వరం, వెదురుపాకలో గురువారం ఆక్వా జోనేషన్ రీసర్వేపై గ్రామసభలు నిర్వహించారు. మత్స్యశాఖ అభివృద్ధి అధికారి విశ్ల రమణారావు ఆధ్వర్యంలో ఆయాగ్రామాల సర్పంచ్‌ల అధ్యక్షతన జరిగాయి. ఏవో కే.ప్రభాకర్ పాల్గొన్నారు. సర్పంచ్‌లు ఎం.సూరారెడ్డి, ఆరీఫ్, చింతపల్లి శ్రీనివాసరావు, ఆర్ఐ ధర్మేంద్ర, వీఆర్వోలు ఉన్నారు.

మేలైన వ్యవసాయ పద్ధతులతో అధిక దిగుబడి



నల్లూరులో రైతులకు ఉచితంగా మందును అందజేస్తున్న ఏవో

కపిలేశ్వరపురం, మార్చి27(ఆంధ్రజ్యోతి) : మేలైన వ్యవసాయ పద్ధతులు అవలంభించడం ద్వారా రైతులు అధిక పంట దిగుబడులు సాధించవచ్చని మండల వ్యవసాయాధికారి కేవీఎన్ రమేష్‌కుమార్ అన్నారు. గురువారం నల్లూరులో మేలైన వ్యవసాయ పద్ధతులపై ఆయన ఆధ్వర్యంలో పొలంబడి కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమమంలో గుత్తుల విష్ణు, పంపన సత్యనారాయణ, పెంకే రామకృష్ణ, గ్రామవ్యవసాయ సహాయకురాలు బి.యామినీదేవి, గ్రామరైతులు పాల్గొన్నారు.

రైతులకు మినుముల పంపిణీ



రైతులకు మినుములు అందజేస్తున్న పుత్సల శ్రీనివాస్

కపిలేశ్వరపురం, మార్చి27(ఆంధ్రజ్యోతి) : అంగర రైతు సేవా కేంద్రం వద్ద గురువారం రైతులకు మినుములు పంపిణీ చేశారు. అమలాపురం పార్లమెంటరీ అధికార ప్రతినిధి పుత్సల శ్రీనివాస్ చేతుల మీదుగా రైతులకు అందజేశారు. రైతుసేవా కేంద్రం అంగరకు 200 కేజీలు, పడమరఖండ్రిక గ్రామానికి 100 కేజీలు చొప్పున అందుబాటులో ఉన్నట్లు, ఎకరాకు సుమారు 12 కేజీలు చొప్పున 50 శాతం సబ్సిడీపై కేజీ రూ 70కు అందజేయనున్నట్లు అగ్రికల్చర్ అసిస్టెంట్ సాయిప్రియ తెలిపారు. రైతులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని పుత్సల శ్రీనివాస్ కోరారు.

ముగిసిన అంగన్‌వాడీల శిక్షణ తరగతులు

కపిలేశ్వరపురం, మార్చి 27 (ఆంధ్రజ్యోతి): వల్లూరు జడ్పీ ఉన్నత పాఠశాలలో ఐసీడీఎస్ మండపేట ప్రాజెక్టు అధికారిణి ఎ. గజలక్ష్మి ఆధ్వర్యంలో అంగన్‌వాడీ కార్యకర్తలకు ఈనెల 25న ప్రారంభమైన పోషణబీ-పడాయి బీ శిక్షణ తరగతులు గురువారంతో ముగిశాయి. ఈ సందర్భంగా గురువారం నిర్వహించిన కార్యక్రమంలో సీడీపీవో గజలక్ష్మి మాట్లాడుతూ చిన్నారుల విద్య, ఆరోగ్య విషయంలో అంగన్‌వాడీ కార్యకర్తలు తగు జాగ్రత్తలు పాటిస్తూ వారిపై శ్రద్ధ వహించాలన్నారు. 0-6 సం.రాల పిల్లలను సంరక్షించడం, ఆట, పాటల ద్వారా విద్యను అందించడం, ప్రత్యేక అవసరాల పిల్లలను గుర్తించడం, తల్లిదండ్రులకు ఇవ్వడం, తదితర అంశాలపై ఆమె కార్యకర్తలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు, అంగన్‌వాడీ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

ఫ్లైఓవర్, లైన్ల పనులు వేగవంతం



పనులను పరిశీలిస్తున్న ఉపకమిషనరు చక్రధరరావు, డీఎస్పీ మురళీమోహన్

» వాడపల్లి వేంకటేశ్వరస్వామి ఆలయ సౌకర్యాలపై దృష్టి
» పనులను పరిశీలించిన ఉపకమిషనరు, డీఎస్పీ

ఆత్రేయపురం, మార్చి 27(ఆంధ్రజ్యోతి): వాడపల్లి శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయంలో ప్రతి శనివారం వివిధ రాష్ట్రాల నుంచుట భక్తులు పోటెత్తుతున్నారు. భక్తుల రద్దీ పెరిగిపోవడంతో ఆలయ అధికారులు, పాలకవర్గం, ప్రజాప్రతినిధులు సౌకర్యాలపై దృష్టిసారించారు. ఎమ్మెల్యే బండారు సత్యానందరావు ఆదేశాల మేరకు భక్తులకు సౌకర్యాలు, స్వామివారి దర్శనం సకాలంలో అందించే ఏర్పాట్లపై ప్రత్యేక చర్యలు చేపట్టారు. ఇందులో భాగంగా ఆలయం ఎదుట నుంచి ప్రత్యేక దర్శనం రూ.50 లైన్లను విస్తరించి ఫ్లైఓవర్ మీదుగా గుడిలోకి వెళ్లేందుకు నిర్మాణ పనులు చేపట్టారు. ఉత్తర ద్వారం వద్ద దీపారధన మండపం ఉండే ప్రాంతంలో లైన్లను నిర్మించి ఉచిత దర్శనం భక్తులు వెళ్లే విధంగా ఏర్పాట్లు చేశారు. దక్షిణ ద్వారా విశిష్ఠ దర్శనం రూ.200, ఉత్తరద్వారం గుండా రూ.1116 వేద ఆశీర్వచనం లైన్లు పగడ్బందీగా ఏర్పాటు చేశారు. శనివారానికి పూర్తి చేసేలా పనులు జరుగుతున్నాయి. ఎండవేడిని తట్టుకునే విధంగా షామియానాలు, చలివేంద్రాలు ఏర్పాటు చేశారు. గురువారం ఉపకమిషనరు నల్లం సూర్యచక్రధరరావు, డీఎస్పీ సుంకర మురళీమోహన్ పనులను పరిశీలించారు.

వైభవంగా వేద అధ్యయనోత్సవాలు

వాడపల్లి శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయంలో వేద అధ్యయనోత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. మూడో రోజైన గురువారం గోదావరి నదీజల సంగ్రహణం, విశేష అర్చన, ప్రబంధ పారాయణం నిర్వహించారు. స్వామివారిని వివిధ రకాల పుష్పాలతో అలంకరించారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన అశేష భక్తజనం స్వామివారిని దర్శించుకున్నారు. పండితులు ద్రవిడ వేద పారాయణం నిర్వహించారు. సాయంత్రం మంగళ వాయిద్యాలతో పల్లకి మహోత్సవం, కేరళ వాయిద్యాలతో రాత్రి గరుడ, సింహ వాహన సేవ కన్నుల పండువగా నిర్వహించారు. ఆలయ ఉపకమిషనరు, ఈవో నల్లం సూర్యచక్రధరరావు ఏర్పాట్లను పర్యవేక్షించారు.



వేదపారాయణం నిర్వహిస్తున్న పండితులు

డీవైఈవో హైస్కూల్ తనిఖీ

ఆత్రేయపురం, మార్చి 27(ఆంధ్రజ్యోతి): మండలంలోని మెర్లపాలెం జడ్పీ హైస్కూల్‌ను గురువారం డీవైఈవో పి.రామలక్ష్మణమూర్తి తనిఖీ చేశారు. హైస్కూల్ రికార్డులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. జాతీయ, రాష్ట్ర స్థాయి క్రీడాకారులను, మెరిట్ విద్యార్థులను అభినందించారు. పదో తరగతి పరీక్షలు రాస్తున్న విద్యార్థులకు పలు సూచనలు అందజేశారు.

బాలిక అదృశ్యాన్ని 24 గంటల్లో ఛేదించిన పోలీసులు

ఆత్రేయపురం, మార్చి 27(ఆంధ్రజ్యోతి): ఇంటి నుంచి చెప్పకుండా వెళ్లిపోయిన బాలికను పోలీసులు 24గంటల్లో వెతికి తల్లిదండ్రులకు అప్పగించారు. ర్యాలీ గ్రామానికి చెందిన బాలిక బుధవారం ఇంటి నుంచి చెప్పకుండా వెళ్లిపోయింది. దీంతో తల్లిదండ్రులు పోలీసులకు ఫిర్యాదు చేయగా ఎస్ఐ ఎస్.రాము ప్రత్యేక టీమ్‌ను ఏర్పాటు చేసి బాలికను పట్టుకున్నారు. స్టేషన్‌కు తీసుకువచ్చి గురువారం తల్లిదండ్రులకు అప్పగించారు.

రహదారి పనుల పరిశీలన

రావులపాలెం, మార్చి 27(ఆంధ్రజ్యోతి): మండలంలోని గోపాలపురం-పొడగట్లపల్లి బీటీ రోడ్డు నిర్మాణ పనులను తెలుగు రైతు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆకుల రామకృష్ణ నాయకుడు అధికారి నాగేశ్వరరావుతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆర్అండ్‌బీ జేఈ మణికుమార్‌కు పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో నాయకులు ఓదూరి శివ తదితరులు పాల్గొన్నారు.

వృద్ధుడి ఆత్మహత్య

ఆత్రేయపురం, మార్చి 27(ఆంధ్రజ్యోతి): పురుగుల మందు తాగి ఓ వృద్ధుడు చెందాడు. వివరాల ప్రకారం.. ఆత్రేయపురం మండలం వసంతవాడ గ్రామానికి చెందిన దిడ్ల సత్తియ్య(76) తన భార్యతో జీవిస్తున్నాడు. కుమారుడు వంశీకృష్ణ ఉపాధి నిమిత్తం కువైట్ వెళ్లాడు. సత్తియ్య కొంత కాలం నుంచి మతిస్థిమితంగా లేకపోవడంతో అనారోగ్యం బారిన పడ్డాడు. దీంతో మనస్తాపానికి గురై బుధవారం రాత్రి పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. దీంతో అతడిని కుటుంబ సభ్యులు రాజమహేంద్రవరం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ అర్ధరాత్రి మృతిచెందాడు. కోడలు శిరీష ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ రాము తెలిపారు.

మలబార్ స్కాలర్‌షిప్‌ల అందజేత

రామచంద్రపురం(ద్రాక్షారామ),మార్చి 27(ఆంధ్రజ్యోతి): రామచంద్రపురం ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థినులకు కాకినాడ మలబార్ గోల్డ్ బ్రాంచి రూ.86 వేలు ఉపకార వేతనాలు అందజేసింది. కళాశాలలో సెకండ్ ఎంపీసీ, సీఈసీ, హెచ్ఈసీ, సీఎస్ఈ, సీఈటీ, బైపీసీ, ఎంపీహెచ్‌డబ్ల్యులలో ఎంపిక చేసిన విద్యార్థినులకు స్కాలర్‌షిప్‌లు అందించినట్టు ప్రిన్సిపాల్ వి.సోమశేఖరరావు తెలిపారు.

తాగునీటి ఎద్దడి నివారణకు ప్రత్యేక చర్యలు



ఎంపీడీవోలతో సమీక్ష నిర్వహిస్తున్న ఎమ్మెల్యే బండారు

ఎంపీడీవోలతో ఎమ్మెల్యే బండారు సమీక్ష సమావేశం

కొత్తపేట, మార్చి 27(ఆంధ్రజ్యోతి): నియోజకవర్గంలో తాగునీటి సమస్య తలెత్తకుండా అన్ని చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే బండారు సత్యానందరావు ఎంపీడీవోలకు సూచించారు. గురువారం వాడపాలెంలో కొత్తపేట, రావులపాలెం, ఆత్రేయపురం, ఆలమూరు మండలాల ఎంపీడీవోలతో ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో జరుగుతున్న అభివృద్ధి పనులను త్వరగా పూర్తిచేయాలని, అలాగే గ్రామాల్లో అవసరమైన అభివృద్ధి కార్యక్రమాలను గుర్తించి వాటి అమలుకు చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామాలను పూర్తిస్థాయిలో అభివృద్ధి చేసేందుకు తగిన ప్రణాళికలను సిద్ధం చేసి తన దృష్టికి తీసుకురావాలన్నారు. సమావేశంలో నియోజకవర్గంలోని ఈవోపీఆర్డీలు పాల్గొన్నారు.

ఏరియా ఆసుపత్రిలో పోషణ మేళా



స్టాల్స్‌ను ప్రారంభిస్తున్న వైద్యులు

రామచంద్రపురం(ద్రాక్షారామ),మార్చి27(ఆంధ్రజ్యోతి):రామచంద్రపురం ఏరియా ఆసుపత్రిలో ఇనిస్టిట్యూట్ ఫర్ గ్లోబల్ డెవలప్‌మెంటు ఆధ్వర్యంలో అయోడిన్ లోపం కారణంగా పిల్లలకు వచ్చే అనారోగ్యాలపై అవగాహన కల్పిస్తూ పోషణ మేళా నిర్వహించారు. ఈమేళాను ఏరియా ఆసుపత్రి వైద్యుడు డాక్టర్ ప్రవీణ్ ప్రారంభించారు. స్టాల్స్‌ను ఆర్ఎంవో డాక్టర్ చక్రధర్, డీజీవో డాక్టర్ సత్యవేణి, డాక్టర్ సునీత ప్రారంభించారు. కార్యక్రమంలో నమోదు ఎత్తు, బరువు, ఆరోగ్యకరమైన వంట పద్ధతులు, మీ ఆహారాన్ని తెలుసుకోండి, పౌష్టికాహారం, పోషకాలు లభించే ఆహార పదార్థాలపై అవగాహన కల్పించారు. పిల్లలకు క్విజ్, రింగ్ గేమ్ నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో గర్భిణులు, ఆశా వర్కర్లు, అంగన్‌వాడీ సిబ్బంది, ఓఆర్‌డబ్ల్యుఎస్ ఎస్.దివ్య, సునీత, కల్యాణి, ఐజీడీ జిల్లా కోఆర్డినేటర్ కె.శ్రీనివాస్, సుంకర దివ్య పాల్గొన్నారు.

నూకాంబికా జాతర.. పారిశుధ్యంపై శ్రద్ధ

ఎంపీడీవో రాజు



పారిశుధ్యంపై సమీక్షిస్తున్న ఎంపీడీవో రాజు

ఆలమూరు, మార్చి 27(ఆంధ్రజ్యోతి): చింతలూరు నూకాంబికా జాతర ఉత్సవాల నేపథ్యంలో గ్రామంలో పారిశుధ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నట్టు ఎంపీడీవో ఎ.రాజు తెలిపారు. ఈనెల 28నుంచి నెల రోజుల పాటు జరిగే ఉత్సవాలకు వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా ఉండేందుకు పంచాయతీ సిబ్బందితో గురువారం ఎంపీడీవో రాజు సమీక్ష నిర్వహించారు. స్థానిక పంచాయతీ సిబ్బందితోపాటు మండలంలోని వివిధ గ్రామాల నుంచి 60 మంది పారిశుధ్య సిబ్బందిని నియమించారు. అలాగే పారిశుధ్య కార్యక్రమాల పరిశీలనకు ఐదుగురు పంచాయతీ కార్యదర్శులను నియమించినట్టు ఎంపీడీవో చెప్పారు. ప్రతీ రోజ చేపట్టలసిన పనులను సిఫ్టులు వారీగా ఎంపిక చేసి సిబ్బందిని నియమించాలని సూచించారు. గ్రామంలో మంచినీటి ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు.

సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి: డీఎస్పీ

రావులపాలెం, మార్చి 27(ఆంధ్రజ్యోతి): నిత్యం ఎక్కడ చూసిన సైబర్ క్రైమ్ రేటు పెరుగుపోతోందని, ప్రజల అప్రమత్తతతోటే దీనిని అరికట్టడం సాధ్యపడుతుందని కొత్తపేట డీఎస్పీ సుంకర మురళీమోహన్ అన్నారు. ఈతకోట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన అవగాహన కార్యక్రమానికి ఆయన విచ్చేసి మాట్లాడారు. సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. వివిధ రకాల ఫోన్ యాప్‌లు, ఇన్‌స్టాగ్రామ్, ఆన్‌లైన్ ద్వారా మోసాలు జరుగుతున్న కారణంగా అజ్ఞాత వ్యక్తులతో ఆన్‌లైన్ పరిచయాలు పెంచుకుని మోసపోవద్దన్నారు. గంజాయి, మద్యం వంటి వాటికి దూరంగా ఉండాలన్నారు. కార్యక్రమంలో టౌన్ సీఐ శేఖర్‌బాబు, ఎస్ఐ ఎస్.రాము తదితరులు పాల్గొన్నారు.

కొత్తపేట ఉపసర్పంచ్‌గా మారుతీప్రసాద్



మారుతీప్రసాద్‌ను అభినందిస్తున్న ఎమ్మెల్యే బండారు

కొత్తపేట, మార్చి 27(ఆంధ్రజ్యోతి): కొత్తపేట మేజర్ పంచాయతీ ఉపసర్పంచ్‌గా విల్ల మారుతీప్రసాద్ ఎన్నికయ్యారు. గురువారం సర్పంచ్ బూసి జయలక్ష్మి అధ్యక్షతన జరిగిన పాలకవర్గ సమావేశంలో ఉపసర్పంచ్ అభ్యర్థిగా విల్ల మారుతీప్రసాద్ పేరును కంఠంశెట్టి శ్రీనివాసరావు ప్రతిపాదించగా మరో సభ్యుడు బలపరిచారు. దీంతో ఎన్నిక ఏకగ్రీవమైనట్టు ఎన్నికల అధికారి కేఎస్ గౌరీకుమారి ప్రకటించారు. ఈ మేరకు ధ్రువపత్రాన్ని అందించారు. తొలుత మారుతీప్రసాద్ ఊరేగింపుగా పంచాయతీ కార్యాలయానికి చేరుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే బండారు సత్యానందరావు ఆధ్వర్యంలో ఉపసర్పంచ్‌గా ఎన్నికైన మారుతీరావును సత్కరించారు.

పలివెల ఉపసర్పంచ్‌గా నరసింహమూర్తి

అలాగే పలివెల పంచాయతీ ఉపసర్పంచ్ ఎన్నిక ఏకగ్రీవమైంది. 5వ వార్డు సభ్యుడు చీకట్ల నరసింహమూర్తిని ఎన్నుకున్నారు. కార్యక్రమంలో బూసి జయలక్ష్మి, ధర్నాల రామకృష్ణ, కంఠంశెట్టి శ్రీనివాసరావు, మిద్దే ఆదినారాయణ, ముత్యాల బాబ్జి, రాయి దుర్గారావు, చోడపనీడి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

మోదుకూరు ఉపసర్పంచ్‌గా దొరబాబు

ఆలమూరు, మార్చి 27(ఆంధ్రజ్యోతి): మండలంలోని మోదుకూరు ఉపసర్పంచ్‌గా గొడితి దొరబాబు ఎన్నికయ్యారు. ఉపసర్పంచ్‌గా ఉన్న సుజాత ఇటీవల రాజీనామా చేయడంతో ఉప ఎన్నికకు ఎన్నికల సంఘం ఆదేశించారు. దీంతో రావులపాలెం ఈవోపీఆర్డీ బి.కృష్ణ అధ్వర్యంలో ఎన్నికలను నిర్వహించగా గొడితి దొరబాబు, యడ్లపల్లి శ్రీనివాసరావు నామినేషన్లు దాఖలు చేయడంతో ఓటింగ్ నిర్వహించారు. ఈ ఓటింగ్‌లో దొరబాబు ఎన్నికైనట్టు ప్రకటించి ధ్రువీకరణ పత్రం అందజేశారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి కె.సాయిప్రసాద్ పాల్గొన్నారు.

పులిదిండి ఉపసర్పంచ్‌గా శ్రీనివాసరావు

ఆత్రేయపురం, మార్చి 27(ఆంధ్రజ్యోతి): మండలంలో పులిదిండి పంచాయతీ ఉపసర్పంచ్‌గా మావుళ్ల శ్రీనివాసరావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఉపసర్పంచ్ పిన్నం బేబి రాజీనామా చేయడంతో ఎన్నిక అనివార్యమైంది. అమలాపురం ఈవోపీఆర్డీ మంగాదేవి పంచాయతీలో ఎన్నిక నిర్వహించారు. శ్రీనివాసరావును ఏకగ్రీవంగా సభ్యులు ఎన్నుకున్నారు. అనంతరం ప్రమాణస్వీకారం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావును టీడీపీ మండలాధ్యక్షుడు ముదునూరి వెంకట్రాజు, జిల్లా ప్రాజెక్టు కమిటీ వైస్‌ఛైర్మన్ కరుటూరి నరసింహరావు, క్లస్టర్ ఇన్‌చార్జి ముళ్ళపూడి భాస్కరరావు, కనుమూరి రామలింగరాజు, తిరుపతిరాజు, రజని అభినందించారు.

ప్రవీణ్ మృతిపై నిష్పక్షపాత దర్యాప్తు చేయాలి

కొత్తపేట, మార్చి 27(ఆంధ్రజ్యోతి): అనుమానాస్పద స్థితిలో మృతిచెందిన పాస్టర్ పగడాల ప్రవీణ్ మృతిపై నిష్పక్షపాత దర్యాప్తు చేపట్టాలని కోరుతూ కొత్తపేట మండల పాస్టర్స్ అసోషియేషన్ గురువారం శాంతియుత నిరసన ర్యాలీ చేపట్టారు. స్థానిక కమ్మిరెడ్డిపాలెం నుంచి పాత బస్టాండ్ వరకూ కొవ్వొత్తుల ర్యాలీ జరిపి నినాదాలు చేశారు. క్రైస్తవులపై, ప్రార్థన మందిరాలపై జరుగుతున్న దాడుల నుంచి ప్రభుత్వం రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బిషప్ అడపా ప్రసాద్, జి.అబేద్నెగో, చిరంజీవిరాజు, ఎం.వడ్డీయస్ వర్గస్, రాబర్ట్ పల్లవ్, విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

అరటి కార్మికులకు ఉచిత బీమా

రావులపాలెం, మార్చి 27(ఆంధ్రజ్యోతి): రావులపాలెం అరటి మార్కెట్‌యార్డులో ఎగుమతి, ప్యాకింగ్ జట్టు కార్మికులకు ఉచిత బీమా సౌకర్యం కల్పిస్తున్నట్టు జిల్లా కార్మిక శాఖ అసిస్టెంట్ కమిషనరు నాగలక్ష్మి అన్నారు. రావులపాలెం అరటి మార్కెట్‌యార్డులో జిల్లా మార్కెటింగ్ శాఖాధికారి కె.విశాలక్ష్మి ఆధ్వర్యంలో కార్మికులతో నిర్వహించిన సమావేశంలో నాగలక్ష్మి మాట్లాడుతూ కార్మికులకు ఉచితబీమా సౌకర్యం కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నట్టు చెప్పారు. దీనిపై అవగాహన కల్పించారు. నమోదు చేసి పలువురికి ఈ-శ్రమ్ కార్డులను జారీ చేశారు. కార్యక్రమంలో ఉన్నత శ్రేణి కార్యదర్శి ఐ.రమేష్, సిబ్బంది వి.శ్రీనివాస్, జీవీవీ ప్రసాద్, జి.అలేఖ్య తదితరులు పాల్గొన్నారు.